## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:63 | శుక్రవారం ,సెప్టెంబర్ 26, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్

- బాబు ష్యూరిటీ.. జాబు గ్యారెంటీ నినాదాన్ని నిజం చేస్తున్నాం
- అత్యంత పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టాం
- విద్యార్థులకు ఉపాధ్యాయులు నైతిక విలువలు బోధించాలి
- ఉపాధ్యాయులూ నిత్యం కచ్చితంగా అప్డేట్ అవుతూ ఉండాలి
- మెగా డీఎస్సీ విజేతల సభలో సీఎం చంద్రబాబు నాయుడు
- డీఎస్సీని సమర్థవంతంగా నిర్వహించిన మంత్రి లోకేష్ సీఎం అభినందనలు
- కొత్త టీచర్లకు నియామక పత్రాలు అందచేసిన ముఖ్యమంత్రి



ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిరుద్యోగులు, ఈ ఏడాది డీఎస్సీలో క్వాలిఫై కాని వారంతా ప్రిపేర్ అవుతూ ఉండాలని సూచించారు. ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని.. దాని కోసం ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి నారా లోకేష్ కు సీఎం చంద్రబాబు చెప్పారు. మెగా డీఎస్సీలో విజేతలకు ఉపాధ్యాయ పోస్టుల నియామక పత్రాలను జారీ చేసే కార్యక్రమం గురువారం రాష్ట్ర సచివాలయం సమీపంలో జరిగింది.

పేజి 2లో ▶

## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



2 లో

దిల్లీ: హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో 4 లేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు.

## తెలంగాణ ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో తొలి దశ ప్రాజెక్టు



2 లో

# గుడ్ న్యూస్

## గ్రూప్ 1 కు ఎంపికైన అభ్యర్థులకు సెప్టెంబర్ 27న నియామక పత్రాలు




తెలంగాణ ప్రభుత్వం గ్రూప్ 1 కు ఎంపికైన అబ్యర్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-I పరీక్షల ద్వారా ఎంపికైన అభ్యర్థులకు శనివారం ( సెప్టెంబర్ 27) నియామక పత్రాలు అందజేయనున్నారు. ఆరోజు సాయంత్రం శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేయనున్నారు.
అందుకోసం 26 సాయంత్రం లోపు సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేయాలని టీజీపీఎస్సీకి ప్రభుత్వం ఆదేశించింది. గ్రూప్ 1 కు ఎంపికైన మొత్తం 562 మంది సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకోనున్నారు.
అయితే గ్రూప్ 1 రిక్రూట్‌మెంట్‌ను నిలిపివేస్తూ ఇటీవల హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో టీజీపీఎస్సీ అప్పీల్ చేసింది. దీనిపై బుధవారం (సెప్టెంబర్ 24) విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే విధించింది. హైకోర్టు ఆదేశాలు అనుకూలంగా రావడంతో టీజీపీఎస్సీ కమిటీ అత్యవసరంగా సమావేశమైంది. గ్రూప్ 1 నియామకాలపైనే గ్రూప్ 2, గ్రూప్ 3 రిక్రూట్మెంట్ ఆధారపడి ఉండటంతో వెంటనే ఫైనల్ లిస్టు రిలీజ్ చేయాలని నిర్ణయించింది. దీనికి అనుగుణంగా బుధవారం అర్ధరాత్రి 562 మంది సెలక్షన్ లిస్టును విడుదల చేశారు.
మల్టీజోన్ల వారీగా ఏ పోస్టుకు ఎవరు ఎంపికయ్యారనే వివరాలను వెబ్‌సైట్‌లో పెట్టారు. టాప్ టెన్ ర్యాంకర్ల పేర్లనూ కమిషన్ వెల్లడించింది. వీరంతా డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపికైనట్టు ప్రకటించింది. అయితే, హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల నేపథ్యంలో ఈ రిజల్ట్స్ ఫైనల్ జడ్జిమెంట్‌కు లోబడి ఉంటాయని కమిషన్ పేర్కొంది. తప్పుడు సమాచారంతో ఎంపికైన వాళ్లను ఏదశలోనైనా తొలగిస్తామని తెలిపింది.

## కాళేశ్వరం అంశంలో స్మితా సభర్వాల్‌కు హైకోర్టులో ఊరట



హైదరాబాద్: కాళేశ్వరం అంశంలో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ కు హైకోర్టు లో ఊరట లభించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. కాళేశ్వరం అంశంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను స్మితా సభర్వాల్ హైకోర్టులో సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా స్మితా సభర్వాల్‌పై చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. పేజి 2లో ▶

## తెలంగాణలో మద్యం దుకాణాలకు రేపట్నుంచి దరఖాస్తులు



2 లో

## నాలుగో రోజు నవరాత్రి.. విశేష అలంకరణల్లో అమ్మవారు

తెలుగు రాష్ట్రాల్లో దసరా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నాలుగో రోజు అమ్మవారు వివిధ అలంకరణల్లో కొలువై భక్తులకు దర్శనమిస్తున్నారు.



# బంపర్ ఆఫర్..

### ఆర్టీసీ బస్సెక్కండి.. రూ.5.50 లక్షల బహుమతులు గెలుచుకోండి



హైదరాబాద్: ఆర్టీసీ ప్రయాణికులకు టీజీఎస్ఆర్టీసీ బంపర్ఆఫర్.. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి బహుమతులు ఇస్తామని టీజీఎస్ఆర్టీసీ ప్రకటించింది. దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారికి లక్కీ డ్రా నిర్వహించాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఈ లక్కీ డ్రాలో రీజియన్ కి ముగ్గురు చొప్పున 33 మందికి రూ. 5.50 లక్షల విలువగల బహుమతులను సంస్థ అందజేయనుంది. ప్రథమ బహుమతి రూ. 25 వేలు, ద్వితీయ బహుమతి రూ. 15 వేలు, తృతీయ బహుమతి రూ. 10 వేలను సంస్థ ప్రకటించింది. 2లో

# శరన్నవరాత్రుల వేళ..

### విద్యార్థినులే పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిలుగా!



గాజియాబాద్: దసరా శరన్నవరాత్రుల వేళ 'మహిళా సాధికారత' దిశగా ఉత్తర్‌ప్రదేశ్ లోని గాజియాబాద్‌లో అధికారులు వినూత్న కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులకు తాత్కాలికంగా ఒక రోజు పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిలుగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా వారు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. నేర నియంత్రణ, మహిళల భద్రతకు పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. పేజి 2లో ▶

## సీపీఐ జాతీయ సమితిలో తెలంగాణకు సముచిత స్థానం

హైదరాబాద్: సీపీఐ జాతీయ సమితిలో తెలంగాణకు సముచిత స్థానం దక్కింది. పార్టీ జాతీయ కార్యవర్గంలో మరోసారి కూనంనేని సాంబశివరావు, పశ్య పద్మకు అవకాశం లభించింది. సీపీఐ సెంట్రల్ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్‌గా డాక్టర్ కె.నారాయణ, సభ్యులుగా ఎం.డి.యూసఫ్, జాతీయ కార్యదర్శిగా పల్లా వెంకట్‌రెడ్డి నియమితులయ్యారు. చండీగఢ్‌లో జరిగిన సీపీఐ 25వ జాతీయ మహాసభలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.

# కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడే: ప్రధాని మోదీ

స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్ల తర్వాత కూడా 18 వేల గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు లేని దుస్థితి. కరెంటు ప్రాముఖ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడూ పట్టించుకోలేదు. 21వ శతాబ్దంలో వేగంగా అభివృద్ధి చెందాలని లక్ష్యంగా పెట్టుకున్న ఏ దేశమైనా.. విద్యుత్ ఉత్పత్తిని పెంచాల్సిందే. 'క్లీన్ ఎనర్జీ' ఉత్పత్తిలో ముందంజలో ఉన్నవే విజయవంతమైన దేశాలుగా నిలుస్తాయి" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'స్వదేశీ' సూత్రాన్ని పాటించాలని ప్రజలకు మరోసారి పిలుపునిచ్చారు.

"కాంగ్రెస్ హయాంలో అంతటా దోపిడీ జరిగేది. పన్నులు, ద్రవ్యోల్బణం రెండూ ఆకాశాన్ని తాకేవి. మా ప్రభుత్వం వీటిని కట్టడి చేసింది. మరోవైపు.. రాజస్థాన్‌లో హస్తం పార్టీ హయాంలో మహిళలపై పెద్దఎత్తున అకృత్యాలు నమోదయ్యాయి. పేపర్ లీకేజీలు జరిగేవి. అవినీతి కారణంగా కేంద్ర పథకాలు సరిగ్గా అమలు కాని పరిస్థితి ఉండేది. భాజపా అధికారంలోకి వచ్చిన అనంతరం పరిస్థితుల్లో సానుకూల మార్పు వచ్చింది. శాంతిభద్రతలను బలోపేతం చేయడంతోపాటు అభివృద్ధి ప్రాజెక్టులను పరుగులు పెట్టిస్తున్నాం" అని మోదీ పేర్కొన్నారు.

## ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్





మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన 15,941 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. అన్ని జిల్లాల నుంచి నియామక పత్రాలు అందుకునేందుకు కుటుంబ సభ్యులతో సహా కొత్తగా రిక్రూట్ అయిన టీచర్లు తరలి వచ్చారు.

**పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టాం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టాను. అవినీతి లేకుండా పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టాం.. టీచర్ల నియమించాం. 150 రోజుల్లో ఈ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టిన మంత్రి నారా లోకేష్ బృందాన్ని అభినందిస్తున్నాను. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా బాబు ష్యూరిటీ.. జాబు గ్యారెంటీ అని చెప్పాను.. దాన్ని నిజం చేస్తున్నాం. రూ. 10 లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నాం. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీని పెట్టాం. 1,96,619 ఉద్యోగాలు ఇచ్చాం. ఇక పైనా ప్రతి ఏడాది డీఎస్సీ ఉంటుందని సీఎం చెప్పారు.

**చదువు చెప్పడంలో మహిళలే బెస్ట్**

సూపర్ సిక్స్ హామీల్లో మొదటి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలివ్వడమే. దాంట్లో భాగంగా మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశాను. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేశారు. ఉద్యోగం సంపాదించాలన్న మీ కోరిక తీరింది. పేదరికం లేని సమాజం చూడాలనేది నా కోరిక. పేదరికం లేని సమాజాన్ని చూడాలంటే.. విద్యతోనే సాధ్యం. దాన్ని టీచర్లే నెరవేర్చాలి. మగవాళ్లకంటే మహిళలే మంచిగా చదువు చెప్పగలరు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు. ధరలు తగ్గించారు. దసరా, దీపావళి పండుగలను ఆనందంగా జరుపుకోవాలి. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి. ఆదాయం పెరుగుతుంది. సంక్షేమం సజావుగా సాగించవచ్చని చంద్రబాబు అన్నారు.

**విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేయలేదు**

తొలిసారిగా సీఎం అయినప్పటి నుంచి విద్య పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాను. రాష్ట్రంలో ముఖ్యమంత్రులందరూ కలిసి ఎంత మంది టీచర్లను నియమించారో.. నేను ఒక్కడినే అంత మంది టీచర్లను నియమించాను. ఇదీ నేను విద్యా రంగానికి ఇచ్చే ప్రాధాన్యత. విద్యా రంగాన్ని నేను ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు. నిర్లక్ష్యం చూపలేదు. టీచర్లుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా బాగా పని చేయాలి. పేరెంట్-టీచర్ మీటింగులు నిర్వహిస్తున్నాం. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీలు పూర్తి చేశాం అని ముఖ్యమంత్రి చెప్పారు.

**విలువలతో కూడిన విద్యనందించాలి**

విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలి. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలి. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలి. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయి అని సీఎం వివరించారు.

**మంచి చేయరు.. చేస్తే ఓర్వలేరు**

ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది. ఆ చేతకాని పక్షం మంచి చేయదు. మంచి జరుగుతుంటే ఓర్వలేదు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు. కానీ ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం. 10 లక్షల మంది పిల్లలు గత పాలకుల హయాంలో ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారు. ఇంగ్లిష్ మీడియం అంటూ కొందరిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు అని సీఎం విమర్శించారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను గమనించాలని.. సమాజానికి మంచి పేరు తెచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్ పాల్గొన్నారు.

## భవిష్యత్తులో మరిన్ని పన్నులు తగ్గిస్తాం

రష్యాతో బంధం కాలపరీక్షలకు తట్టుకొని బలపడిందని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఆయన ఉత్తర్‌ప్రదేశ్‌లోని గౌతమ్ బుద్ధానగర్ లో మొదలైన ట్రేడ్‌షో లో జరిగిన సభలో మాట్లాడారు. ఈ వాణిజ్య ప్రదర్శనకు కూడా మాస్కో భాగస్వామిగా వ్యవహరిస్తోందన్నారు. దేశ స్వయం సమృద్ధిలో ఉత్తరప్రదేశ్ పాత్రను ఆయన కొనియాడారు. భారత్‌లో తయారయ్యే మొబైల్ ఫోన్లలో అత్యధికం ఇక్కడినుంచే వస్తున్నాయన్నారు. సెమీకండక్టర్ రంగంలోను భారత్ స్వయంసమృద్ధి సాధించాలని పేర్కొన్నారు. భారత్‌లోనే చిప్ నుంచి షిప్ వరకు అన్నీ తయారుచేయాలని తాము కోరుకుంటున్నట్లు వెల్లడించారు. పన్నుల తగ్గింపు కొనసాగుతుందన్నారు.

## లద్దాఖ్ ఆందోళనలు.. వాంగ్‌చుక్ ఎన్జీవోకు కేంద్రం షాక్



లద్దాఖ్: రాష్ట్ర హోదా కోసం లద్దాఖ్‌లో చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతలకు దారితీసిన నేపథ్యంలో కేంద్రం చర్యలు చేపట్టింది. పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్‌కు చెందిన స్వచ్ఛంద సంస్థ 'ది స్టూడెంట్స్ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ మూమెంట్ ఆఫ్ లద్దాఖ్'కు చెందిన ఫారిన్ ఫండింగ్ లైసెన్స్‌ను రద్దు చేసింది. విదేశీ రుణాలకు సంబంధించిన నిబంధనలను పదే పదే ఉల్లంఘించిన కారణంగా చర్యలుతీసుకున్నట్లు తెలిపింది.

లద్దాఖ్‌లో కొంతకాలంగా రాష్ట్ర హోదా కోసం జరుగుతున్న ఆందోళనలు బుధవారం హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఆందోళనకారులకు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో నలుగురు మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. ఈ పరిస్థితికి వాంగ్‌చుక్ రెచ్చగొట్టే వ్యాఖ్యలే కారణమని హోంమంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. 24 గంటలు తిరగకముందే ఆయనకు చెందిన స్వచ్ఛంద సంస్థపై చర్యలు చేపట్టింది. ఎన్జీవో పనితీరులో తీవ్రమైన ఆర్థిక అక్రమాలు, విదేశీ నిధుల నియంత్రణ చట్టం నిబంధనలను ఉల్లంఘన వంటి కారణాలతో లైసెన్స్‌ను రద్దు చేసింది.

లద్దాఖ్ ఆందోళనకు మూలకారణమని హోంమంత్రిత్వ శాఖ తన పేరు ప్రస్తావించడాన్ని వాంగ్‌చుక్ తప్పుబట్టారు. అసలు సమస్యను పక్కనపెట్టిన తనను బలిపశువును చేశారని ఆరోపించారు. ఇది ఎంతమాత్రం తెలివైన నిర్ణయం కాదన్నారు. స్థానిక యువత భావోద్వేగంతో ఉన్నారని పీటీఐకిచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఆరేళ్లుగా ఉన్న నిరుద్యోగ సమస్య, అమలుకాని హామీలే ఆందోళనకు మూలకారణమని చెప్పారు. శాంతిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టకుండా బలిపశువు వ్యూహం అమలు చేయడం సరికాదన్నారు.

## కీలక రాష్ట్రాల ఎన్నికలు.. భాజపా ఇన్‌ఛార్జిల నియామకం




త్వరలో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బిహార్‌తోపాటు వచ్చే ఏడాది ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు పార్టీ తరఫున భాజపా కీలక నియామకాలు చేపట్టింది. బిహార్ ఎన్నికల ఇన్‌ఛార్జిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను నియమించింది. కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్, ఉత్తర్‌ప్రదేశ్ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్యలకు సహాయ ఇన్‌ఛార్జిలుగా బాధ్యతలు అప్పగించింది. సీఆర్ పాటిల్ ప్రస్తుతం భాజపా గుజరాత్ అధ్యక్షుడిగానూ ఉన్నారు.

పశ్చిమ బెంగాల్ కు కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను ఇన్‌ఛార్జిగా, త్రిపుర మాజీ సీఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించింది. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుల్లో ఒకరైన బైజయంత్ పాండా తమిళనాడు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. మురళీధర్ మొహోల్‌ను సహాయ ఇన్‌ఛార్జిగా నియమించారు. తమిళనాడులో అన్నాడీఎంకేతో భాజపా జట్టుకట్టిన విషయం తెలిసిందే. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు వచ్చే ఏడాది మార్చి- ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయి.

బిహార్ లో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నట్లు ఇప్పటికే జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. నవంబర్ 22వ తేదీతో రాష్ట్ర అసెంబ్లీ గడువు ముగియనుంది. ఈ నేపథ్యంలో.. నవంబర్ 5 నుంచి 15వ తేదీ వరకు మూడు విడతల్లో పోలింగ్ జరగొచ్చని అంచనా వేస్తున్నారు. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. 2020లోనూ మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు.

## రూ.62వేల కోట్లతో 97 తేజస్ ఫైటర్‌జెట్లు.. HALతో రక్షణశాఖ ఒప్పందం

వాయుసేనలో కీలక సేవలందించిన మిగ్-21 యుద్ధ విమానాలకు వీడ్కోలు పలకనున్న రక్షణ శాఖ.. వీటి స్థానంలో తేజస్ జెట్లను ప్రవేశపెట్టనున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రూ.62,370 కోట్లతో 97 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించి హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తో రక్షణశాఖ ఒప్పందం చేసుకొంది. ఇందుకోసం ప్రధాని మోదీ నేతృత్వంలో భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన నెలలోనే ఈ ఒప్పందం పూర్తయ్యింది.

మిగ్-21 యుద్ధవిమానాల స్థానంలో ఈ సింగిల్ ఇంజిన్ ఎంకే-1ఏ తేజస్ జెట్‌లను ప్రవేశపెడుతున్నారు. తాజాగా సమీకరిస్తున్న 97 విమానాల్లో.. 68 యుద్ధవిమానాలు, 29 ట్విన్ సీటర్స్ ఉండనున్నట్లు రక్షణశాఖ వెల్లడించింది. ఈ అత్యాధునిక ఫైటర్ జెట్లలో ఉత్తమ్ రాడార్, స్వయం రక్షా కవచ్ వ్యవస్థలతోపాటు కంట్రోల్ యాక్యుయేటర్‌లు ఉంటాయి. వీటిలో 64శాతానికి పైగా దేశీయ కంటెంట్, 67 దేశీయ ఉత్పత్తులు ఉండనున్నాయని రక్షణశాఖ పేర్కొంది.

## మెట్రో నష్టాలు.. తెలంగాణ ప్రభుత్వమే తేల్చుకోవాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి

పర్యావరణానికి, వన్యప్రాణులకు ఎలాంటి నష్టం లేకుండా హైవేల నిర్మాణం చేపడతామన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం ముందుకొచ్చిందని, దీనిపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి గడ్కరీ చెప్పారని అన్నారు.

"భూసేకరణ త్వరగా పూర్తిచేస్తే.. ప్రాజెక్టుల నిర్మాణం త్వరగా అవుతుంది. మెట్రో విస్తరణలో సీఎం వ్యవహారశైలి సమంజసంగా లేదు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని కోరుకునే వ్యక్తుల్లో ముందుంటా. ఆర్ఆర్ఆర్, మెట్రో విషయంలో ప్రోయాక్టివ్‌గా వ్యవహరించాం. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది. మెట్రో నష్టాలు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం.. వారే తేల్చుకోవాలి. మెట్రోకు అన్ని రకాలుగా మా సహకారం ఉంటుంది.

కాళేశ్వరంపై సీబీఐ ప్రతిపాదనలు అందాయి. ఆ అంశం పరిశీలనలో ఉంది. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్ పార్టీలకు భాజపా భయం పట్టుకుంది. భారత రాష్ట్ర సమితితోనో, కాంగ్రెస్ తోనో కలిసే ప్రసక్తే లేదు. గతంలో ఆ రెండు పార్టీలు కలిసి ప్రభుత్వాలు నడిపాయి. తెలంగాణలో ఒంటరిగానే పోటీ చేస్తాం. బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతిచ్చాం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో తొలి దశ ప్రాజెక్టు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం చేతికి హైదరాబాద్ మెట్రో మొదటి దశ ప్రాజెక్టు రానుంది. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి, ఎల్అండ్‌టీ సీఎండీ మధ్య అంగీకారం కుదిరింది. మెట్రో మొదటి దశ ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ఎల్అండ్‌టీకి ఉన్న రూ.13వేల కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసేందుకు సంసిద్ధత తెలిపినట్టు సమాచారం. ఎల్అండ్‌టీకి రూ.2,100 కోట్లు నగదు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. దీంతో హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణ నుంచి ఆ సంస్థ వైదొలగనుంది. హైదరాబాద్ మెట్రో 69 కి.మీ.మొదటిదశని ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో రూ.22 వేల కోట్లతో నిర్మించిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో మద్యం దుకాణాలకు రేపట్నుంచి దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అక్టోబర్ 23న లాటరీ పద్ధతిలో దుకాణాలు కేటాయించనున్నారు. రెండేళ్ల కాలానికి (2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు) అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది.

కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుము రూ.3 లక్షలుగా నిర్ధరించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయనివారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. దుకాణాల కేటాయింపులో గౌడ్ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ తప్పనిసరి చేశారు.

## బంపర్ ఆఫర్..

**ఆర్టీసీ బస్సెక్కండి.. రూ.5.50 లక్షల బహుమతులు గెలుచుకోండి**

మొదటిపేజీ తరువాయి

సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 6వరకు టీజీఎస్‌ఆర్టీసీకి చెందిన హైఎండ్ బస్సులైన సెమీ డీలక్స్, మెట్రో డీలక్స్, డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీతో పాటు అన్ని రకాల ఏసీ బస్సుల్లో ప్రయాణించిన వారే అర్హులని తెలిపింది. బస్సు ప్రయాణం అనంతరం టికెట్టు వెనకాల పేరు, ఫోన్? నంబర్? రాసి బస్టాండులో ఏర్పాటు చేసిన లక్కీ డ్రా బాక్సులో వేయాలని సూచించింది.

అక్టోబరు 6 తర్వాత డ్రాప్ బాక్స్ లను సంబంధిత ఆర్ఎం కార్యాలయాలకు చేర్చి ప్రతి రీజియన్ పరిధిలో లక్కీ డ్రా తీస్తారు. అక్టోబర్ 8న ప్రతి రీజియన్? నుంచి ముగ్గురి చొప్పున విజేతలను ప్రకటిస్తారు.

లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి నగదు బహుమతితో పాటు సంస్థ ఘనంగా సన్మానిస్తుందని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ అన్నారు. దసరా లక్కీ డ్రాలో ప్రయాణికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. లక్కీ డ్రాకు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 తో పాటు స్థానిక డిపో మేనేజర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.

మరోవైపు దసరాకు సొంతూళ్లకు వెళ్లే వారికి ఇబ్బందులు కలగకుండా టీజీఎస్‌ఆర్టీసీ పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. ప్రయాణికుల సౌకర్యార్థం 7754 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందని సజ్జనార్? చెప్పారు. ప్రయాణికుల రద్దీనిబట్టి మరిన్నీ ప్రత్యేక బస్సులను నడపాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు.

## శరన్నవరాత్రుల వేళ..

**విద్యార్థినులే పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిలుగా!**

మొదటిపేజీ తరువాయి

పోలీసు వ్యవస్థ ఎలా పనిచేస్తుందో అవగాహన కల్పించేందుకు, ఈ రంగంవైపు మహిళలను ప్రోత్సహించేందుకు యూపీ ప్రభుత్వపు 'మిషన్ శక్తి'లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు చర్యలు తీసుకున్నారు. వేవ్ సిటీ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించిన నిషికా బిందాల్ అనే విద్యార్థిని మాట్లాడుతూ.. తాను భవిష్యత్తులో పోలీసు అవుతానని చెప్పారు.

# ప్రభుత్వ పథకమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సకాలంలో, నాణ్యతతో పూర్తి చేయాలి. దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

- లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి.
- ఉత్తమ పనితీరు చూపుతున్న అధికారులకు అభినందనలు.
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్ష

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 25
నల్గొండ జిల్లా దేవరకొండ

దేవరకొండ నియోజక వర్గంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై దేవరకొండ. ఆర్డీఓ.రమణా రెడ్డి మరియు ఆయా మండలాల ఎంపిడిఓ లతో కలిసి సమీక్ష సమావేశం



నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నిర్ణయించిన లక్ష్యం మేరకు అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. దేవరకొండ నియోజక వర్గంలో ఆయా మండలాల వారిగా మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు, మార్కింగ్ చేసిన ఇండ్లు, నిర్మాణం జరుగుతున్న ఇండ్లు, వాటి పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. సంబంధిత ఏఈలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. వేగంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయిస్తున్న అధికారులను అభినందించారు. మిగతా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇండ్లు పూర్తి సిద్ధంగా ఉంచాలని సూచించారు. కొన్ని మండలాల్లో నిర్మాణాల్లో వేగం పెంచాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు క్యాప్చర్ చేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని, లబ్ధిదారులకు ప్రభుత్వ తరఫు నుంచి ఆర్థిక సహాయం సకాలంలో అందేలా అధికారులు చూడాలని, పెండింగ్ ఉండకుండా జాగ్రత్త వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో.ఆర్డీఓ రమణా రెడ్డి ,అన్ని మండలాల ఎంపిడిఓ లు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25
నల్గొండ జిల్లా. దేవరకొండ





దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి దేవరకొండ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నేరాల నియంత్రణతో పాటు నేరగాళ్లను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసు శాఖకు కీలకంగా ఉపయోగపడుతున్నాయన్నారు.రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి కెమెరాను అనుసంధానం చేసి భద్రతాపరమైన సమస్యలు తలెత్తినప్పుడు క్షణాల్లో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారన్నారు.దేవరకొండ నియోజకవర్గంగలో గ్రామాలలో మరియు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ , అదనపు ఎస్పీ మౌనిక , ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎన్నికల డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థ ఎన్నికల్లో దళితులకు18 శాతం రిజర్వేషన్లు కల్పించాలి....

- బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

జన సముద్రం న్యూస్ యాదాద్రి
భువనగిరి జిల్లా:

స్థానిక సంస్థ ల ఎన్నికల్లో ఎస్సీ కుల గణన 2025 ప్రకారం 17.43% 18 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గారికి దళితసంఘాల ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది అనంతరం తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగలను 2025 లెక్కల ప్రకారం ఎస్సీలకు



17.43% 18% రిజర్వేషన్లు కల్పించాలని కోరారు 2011 జనాభా లెక్కల ప్రకారం 15% రిజర్వేషన్లు కేటాయిస్తే ఎస్సీలకు చాలా మంది ప్రజాప్రతినిదిలు ఎన్నిక కాకుండా పోయే ప్రమాదం ఉందని 2011 కాకుండా 2025 ని పరిగణలోకి తీసుకోవాలి రాష్ట్ర ప్రభుత్వం 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తే 211 నుండి 324 సర్పంచ్ స్థానాలు 141 నుండి 174 ఎంపీటీసీ స్థానాలు అలాగే 14 నుండి 15 మండలాల ప్రజా పరిషత్ 14 నుండి 17 జడ్పిటిసి స్థానాలలో పాటుగా ఒక పరిషత్ చైర్మన్ ను కోల్పోయే ప్రమాదం ఉందని తెలియజేశారు 2011 లెక్కల ప్రకారం 15% కులగలన 2025 ప్రకారం 17.43, 18% కల్పించాలని కోరారు ఎస్సీల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మీరు చేపట్టిన కులగణ 2025 లెక్కల ప్రకారం స్థానిక సంస్థలలో ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పి ఎం సి రాష్ట్ర కన్వీనర్ సుర్వంగా శివలింగం దళిత ఐక్య వేదిక నాయకులు కర్తాల శ్రీనివాస్ పడిగల ప్రదీప్ ఎమ్మార్పీఎస్రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# మున్నూరు కాపు యూత్ వీణవంక మండల అధ్యక్షుడిగా మద్దుల ప్రశాంత్ పటేల్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా
సెప్టెంబర్ 25



కరీంనగర్ జిల్లా వీణవంక మండలంలో మున్నూరు కాపు యూత్ మండల స్థాయి లో జరిగిన సమావేశంలో మున్నూరు కాపు యూత్ వీణవంక మండల అధ్యక్షుడిగా మద్దుల ప్రశాంత్ పటేల్ ని నియమిస్తూ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. తన నియామకం పట్ల ప్రశాంత్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం ను వీణవంక లో మరింత బలోపేతం చేస్తానని,నా నియామకం కి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఇమిడిశెట్టి మోహన్, మున్నూరు కాపు యువత రాష్ట్ర కార్యదర్శి ఆశనేని తిరుపతి, పాల్గొన్నారు

# జల్సా కు సహకరించాలని కోరుతూ వినతి

జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 25
నల్గొండ జిల్లా. దేవరకొండ

దేవరకొండ ఈద్గా కమిటీ %a% మదర్స మిస్బ ఉల్ ఉలుమ్ మరియు ఇస్లాహే ముఅష్ రా కమిటీ ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలో అక్టోబర్ 5 న ఆదివారం జరిగే.జల్సా సీరతున్ నబీ.మరియు (సామూహిక వివాహాలు) కార్యక్రమానికి అనుమతి ఇచ్చి, బందోబస్త్ ఏర్పాటు చేసి.సహకరించగలరని కోరుతూ గురువారం ఆయా కమిటీల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ లోని ఏ ఎస్పీ పి మౌనిక.కి, ఎస్ హెచ్ ఓ. పి వెంకట్ రెడ్డి. కి వినతిపత్రం సమర్పించారు.స్థానిక ఆఖ్సా మస్జీద్ లో జరిగే జల్సా సీరతున్ నబీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ మత పెద్దలు



విచ్చేస్తున్నారని, దాదాపు మూడు వేల మంది హాజరయ్యే ఈ జల్సా లో పలు జంటలకు సామూహిక వివాహాలు జరుపనున్నట్లు తెలిపారు. అదేవిదంగా ప్రతి ఒక్కరికి భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఈద్గా కమిటీ ప్రధాన కార్యదర్శి



యండి ఇలియాస్ పటేల్, ఇస్లాహే ముఅష్ రా కమిటీ అధ్యక్షులు యండి ఖాజా మొయినోద్దీన్, మహ్మద్ షబ్బీర్, ఎస్ కె ఇల్యాస్ బాబా, మహ్మద్ అతీఖ్, మహ్మద్ జాఫర్ ఖాన్, మహ్మద్ అఫ్రోజ్, మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ షోయబ్ తదితరులు పాల్గొన్నారు

# జిపిఎఫ్ ప్రతిపాదనలు జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి

- పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా

జగిత్యాల సెప్టెంబర్ 25 జన సముద్రం
జిల్లా ప్రతినిధి



జగిత్యాల జిల్లాలోని జిల్లా పరిషత్ ఆధీనంలో పనిచేయుచున్న దాదాపు 1600 మంది ఉపాధ్యాయుల జిపిఎఫ్ లోన్స్ పార్ట్ ఫైనల్స్ మరియు ఫైనల్ పేమెంట్ జిల్లా విద్యాధికారి కార్యాలయం ద్వారా కాకుండా నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి గౌతమ్ రెడ్డి పిఆర్టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనందరావు,యాల్ల అమర్నాథ్ రెడ్డిలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మాదిరిగానే జీవో ఎంఎస్ నెంబర్ 40 ప్రకారం ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారుల మంజూరు చేసిన జిపిఎఫ్ లోన్స్ మరియు పార్ట్ ఫైనల్స్ ప్రతిపాదనలు నేరుగా జిల్లా పరిషత్ కార్యాలయంలో స్వీకరించాలి అని తెలిపారు.

# మల్కాజిగిరి బండ చెరువు పరిసర ముంపుప్రాంతాలలో శాశ్వత పరిష్కారాల కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటన

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్
సెప్టెంబర్ 26

మల్కాజిగిరి:నియోజకవర్గం లోని లోతట్టు ముంపు ప్రాంతాలను శాశ్వతంగా సమస్యల నుండి విముక్తి కలిగించేందుకు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమైన చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్లోని ఎన్ఎమ్డీసి కాలనీ రోడ్ నెంబర్ 3, 4 ప్రాంతాల్లో ఇటీవల భారీ వర్షాల కారణంగా ఇళ్లలోకి వరద నీరు ప్రవేశించి ప్రజలు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొన్న విషయం గమనించి, సంబంధిత శాఖలతో కలిసి ప్రత్యక్ష పర్యటన నిర్వహించారు.పర్యటనలో ఎస్ ఎన్ డి పి , జిహెచ్ఎంసి, హెచ్ ఎం డబ్ల్యుఎస్ ఎస్ బి ఇరిగేషన్, హైడ్రా ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, శాశ్వత పరిష్కారాల కోసం అవసరమైన సర్వేలు నిర్వహించి, సమగ్ర ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు వివరంగా తెలుసుకున్నారు. వాటర్ ఫ్లో



మెరుగుపరిచే విధంగా సర్వే చేసి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో పాల్గొన్న అధికారులు: ఎస్ ఎన్ డి పి ఎస్.ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈ.ఈ మాధవి లత, డి.ఈ సందీప్ జిహెచ్ఎంసి మల్కాజిగిరి: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, డి.ఈ లౌక్య, ఏ.ఈ సత్యలక్ష్మి హెచ్. ఎం. డబ్ల్యుఎస్. ఎస్. బి.: డీజీఎం ఆశ్రిత ఇరిగేషన్: డి.ఈ శుక్లజ హైడ్రా: అధికారి చంద్రశేఖర్ బిఆర్ఎస్ పార్టీ నేతలు: జె.ఎ.సి వెంకన్న, మురుగేష్, చిన్న యాదవ్, ప్రభాకర్ గౌడ్, ఉస్మాన్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్, బాబురావు, వెంకటేష్, శ్రీధర్ స్థానిక కాలనీవాసులు పివిఆర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మోహనరావు, కుప్ప, మణిదీప్, సుభాష్, గణేష్, నరసింహ, వెంకట్, గోపీనాథ్, భాగ్యమ్మ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కోరిన కార్పొరేటర్ ప్రేమ్ కుమార్

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 26



మల్కాజిగిరి139 డివిజన్ పరిధిలోని ఎన్ఎండిసి కాలనీ లోని వరద ముంపు గురైన కాలనీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ అధికారులతో పర్యటించి తగిన చర్యలు తక్షణమే తీసుకోవాల్సిందిగా అధికారులను కోరడం జరిగింది ముఖ్యంగా బండ చెరువు నుండి ఓవర్ ఫ్లో అవుతున్న నీటి సమస్య పరిష్కరించేలా చూడాలని తెలిపారు ఎస్ఇ ఎస్ ఎన్ డి పి శ్రీనివాస్ రెడ్డి.ఇఇ ఎస్ ఎన్ డి పి మాధవి లత ఎస్ ఎన్ డి పి ఏఈ సందీప్,ఇంజనీరింగ్ అధికారులు ఈ ఈ లక్ష్మణ్ డి ఈ లౌక్య ఏఈ సత్య లక్ష్మి తో కలిసి పరిశీలించడం జరిగింది వరద నీటి ముంపు నివారించడానికి, అవసరం ఉన్న ప్రదేశాల్లో నాలా వెడల్పు చేయటం, వెంటనే పూడిక తీయించడం, కాలువ ఎత్తు పెంచి రిటైనింగ్ వాల్ నిర్మించడం కాలనీలోని వరద నీటి వల్ల ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బాబు, ఉమేష్ సింగ్ రమాదేవి సరస్వతి పద్మ సుమతి వాసు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ - ఉప్పల వెంకటేష్ అన్న సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం:

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25





ఈరోజు కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామం కొప్పు సాయిలు గారు ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. ఈ విషయాన్ని తర్నికల్ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు %a% మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్న గారు మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు రుక్నుద్దీన్, బిఆర్ఎస్వి అధ్యక్షుడు దావోజి గణేష్, సీనియర్ పార్టీ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్ దేవయ్య, కృష్ణ, కుమారా, రత్నం వెంకటయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# అదనపూ కట్నం కావాలని భర్త నుంచి బెదిరింపులు...

- అమెరికాలో రూమ్ మేన్స్ ముందే చిత్రహింసలు చేసిన భర్త.మణిదీప్..
- పవిత్రమైన మూడుముళ్ల బంధం మూడు నల్ల ముచ్చటకే...
- అరుంధతి నక్షత్రం సాక్షిగా మొఖం చాటేసిన ఎన్నారై భర్త
- కట్నం కానుకలు కూడా వాపస్ ఇవ్వమంటు బెదిరింపులు
- భువనగిరిలో భర్త ఇంటి ముందు ధర్నాకు దిగిన భార్య





**యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్:** హైదరాబాదులోని పెండ్లిల్లా కోసం అమ్మాయి అబ్బాయి పరిచయాలకు వివాహాలకు సంబంధాలు కుదిరించాడానికి మ్యాట్రిమోనీ ద్వారా సేమ్ కాస్ట్ కులాలు మరియు ఇతర వేరే ఏ కులమైన సంబంధాలు ఏర్పరచుకున్నారు వివాహ లను ఏర్పరిచే మ్యారేజ్ బ్యూరోలు వారికి అనుకూలంగా నచ్చే విధంగా వివాహాలుఏర్పరుస్తారు కులం పట్టింపు అసలే లేదన్నాడు.... నీవే నాకు సర్వసం నాకు నీవు తోడుంటే చాలు అన్నాడు. ఇతర దేశాల్లో ఉన్నత ఉద్యోగం లక్షల్లో జీతం వస్తుందని నమ్మ బలికాడు, అంతా నిజమే అనుకుని అభం శుభం తెలియని ఆమె అతని నమ్మింది. అంతే మూడు ముళ్ళు ఏడడుగులు నడిచిన తోడుంటానని పట్టపగలే అరుంధతి నక్షత్రం చూపెట్టిన ఘనుడు. అరుంధతి నక్షత్రం సాక్షిగా ఏడాది తిరగక ముందే ముఖం చాటేసిన ఎన్నారై వరుడు. మ్యారేజ్ బ్యూరోలు మ్యాట్రిమోనీ ద్వారా పెళ్లి సంబంధాలతో ఇరుగురు నచ్చి పెద్దల సమక్షంలో, జరిగిన ఓ వివాహం ఏడాది తిరక్కముందే రోడ్ ఎక్కింది. అత్తమామల వేధింపులకు తోడు భర్త ముఖం చాటేయడంతో ఓ వధువు నిరసనకు దిగారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు కింద ఉన్నాయి. ఎన్నారై పెండ్లి ఏడాదిలోపే ముగిసిన బంధంగా మారింది. ఎన్నో ఆశలతో అత్తారింట్లోకి అడుగుపెట్టిన ఆ వధువుకు కొన్ని రోజులకే కష్టాలు మొదలయ్యాయి. అత్తింటివారు కట్నం కోసం ఆమెను వేధించడం ప్రారంభించారు. ఈ వేధింపులకు తోడు భర్త కూడా ఆమెను పట్టించుకోవడం మానేశాడు. దీంతో ఆ యువతి తీవ్ర మానసిక క్షోభకు గురైంది. భర్త ముఖం చాటేశాడు.. అత్తమామల వేధింపులు ఈ సంఘటన సమాజంలో కట్నం సమస్య, అత్తింటివారి వేధింపులు ఇంకా కొనసాగుతున్నాయని మరోసారి గుర్తుచేస్తుంది. వివరాల్లోకి వెళితే హైదరాబాదు ఈసీఎల్ చౌరస్తా ఏఎస్ రావు నగర్ లో ప్రాంతానికి ముదిరాజ్ కులానికి చెందిన బండారం మమత భువనగిరి పట్టణంలో వైశ్య కులానికి చెందిన లెంకలపల్లి మణిదీప్ ఎన్ఆర్ఐ అనేకమైన ప్లాట్లు ఆస్తులు ఉన్నాయని నమ్మ పలికి పదేపదే వారి ఇంటికి వెళ్లి పెద్దలను తో మాట్లాడి ఒప్పించి మ్యాట్రిముని ద్వారా వీరు ఇష్టపడ్డారు ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో పెళ్లి జరిగింది. అసలే ఎన్నారై కుటుంబం సంబంధం దొరకడంతో వధువు కుటుంబం శ్రమించి కష్టపడి సంపాదించిన ఆస్తులను అమ్మి ఎంతో హార్బాటంగా పెళ్లి జరిపించారు. 10 లక్షల కట్నం, 25 తులాల బంగారం, నాలుగు కేజీల వెండి, ప్రత్యేకంగా ఎనిమిది తులాల బంగారంతో చేయించిన పులి లాకెట్, బ్రాస్ లైట్స్ 30 లక్షలు ఖర్చుచేసి వివాహనికి అతి ఖరీదైన తులిప్స్ కన్వెన్షన్ హాల్లో అంగరంగ వైభవంగా వివాహం జరిపించారు . అమెరికా వెళ్లడానికి 5 లక్షల టికెట్ కోసం అత్తవారి ఇచ్చింద్రు 19 నెలలు నిండకముందే భార్యతో ఎన్నారై భర్త కుటుంబం నూతన వధువును నిరాధారణకు గురి చేశారు. బుధవారం అత్తగారి ఇంటిముందు మహిళా సంఘాల నాయకులరాలతో న్యాయం చేయాలని పెళ్లి ఫోటోలు ప్రదర్శించి నిరసన చేశారు. భర్త సంబంధించిన వ్యక్తులతో బెదిరింపులకు దిగినట్లు తెలిపారు. చదువు కోసం అమెరికాకు వెళ్ళిన సాఫ్ట్వేర్ ఉద్యోగం పేరు చెప్పి మోసగించారని ఆవేదన వ్యక్తం చేశారు. భార్యను అమెరికాకు తీసుకెళ్లి మానసిక శోభకు గురిచేసారని అబ్బాయికి ఎలాంటి ఉద్యోగం లేదని తెలిసిందని అన్నారు. కొన్ని రోజుల క్రితం పెద్ద మనుషుల ఒప్పందాలకే అనుగుణంగా ఇరువురి సమస్యపై ఆలోచనకు వచ్చి వారు చెప్పినట్టుగానే వివాహానికి పెట్టిన కట్న కానుకలను తిరిగి చెల్లిస్తామని పెద్దమనుషుల ఒప్పందంతో ఒప్పించారు పెట్టిన సమయానికి పెద్ద మనుషులు రాకపోవడంతో సమస్య మొదటికి వచ్చింది. నువ్వు నా భర్తతోనే కాపురం చేస్తానని అని తన అత్తారింటిముందు నాకు న్యాయం చేయాలని బేటాయించారు ఇప్పటికైనా మహిళకు జరిగిన అన్యాయాన్ని పరిష్కరించాలని నా భర్తను నాకు కావాలని వధువు డిమాండ్ చేశారు.

# రెండు కోట్లతో జరుగుతున్న సుందరీకరణ పనులను అధికారులతో పరిశీలించిన కార్పొరేటర్ శ్రావణ్



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 26**
మల్కాజిగిరి: –సఫిల్ గూడా మినీ ట్యాంక్ బండ్ పైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు, సుందరీకరణకు సంబంధించి దాదాపు రెండు కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న పనులకు ప్రత్యేక ఇంజనీరింగ్, ఆర్కిటెక్ట్ కన్సల్టెన్సీ ద్వారా డిజైన్ల పరిశీలన చేపట్టడం జరిగినది. రిటైనింగ్ వాల్ నూతన డిజైన్, పార్క్ అభివృద్ధి, ఎంట్రన్స్ గేట్ సుందరీకరణ, మార్గదొడ్ల నిర్మాణం, తదితర పనులకు డిజైన్లు ఫైనల్ చేసి దసరా తర్వాత మొదలుపెట్టాలని అధికారులను శ్రవణ్ కోరడం జరిగింది. సర్దార్ పటేల్ నగర్ లోని గ్యాస్ క్రియేషన్ యూనిట్ను పరిశీలించి వెంటనే మొదలు పెట్టడానికి కావలసినటువంటి ఏర్పాట్లు చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్ అధికారులను ఆదేశించారు. స్మశాన వాటికలో నిర్మించాల్సినటువంటి అస్థికల రూము మరిన్ని అభివృద్ధి పనులకు ప్రతి పాదనలను సిద్ధం చేయాలని దానికి కూడా మోడల్ గా మార్చడానికి డిజైన్లు పంపాలని ఆర్కిటెక్ట్ ను కోరారు.కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, డి. ఈ మహేష్, ఏ. ఈ నవీన్, రమేష్, ఆర్కిటెక్టివ్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టి యు డబ్ల్యు జే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**కోరుట్ల నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 25 మెట్ పల్లి:**
టీయూడబ్ల్యూజే(ఐజేయు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు మెట్ పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్ , గౌరవ సలహాదారులు దాసం కిషన్,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు ఎండి అఫ్రోజ్, పోనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్,బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసమేని గణేష్, ఎండి అభిద్, ఓంకార్ శ్రీనివాస్, రాజశేఖర్, అమ్ముల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.25) జనసముద్రం న్యూస్**
రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో వివేకానంద యువజన సంఘం సహకారంతో శ్రీ వినాయక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో ముఖ్య అతిథులుగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ గాడి పల్లి శ్రవణ్ కుమార్ మరియు తాజా మాజీ ఎంపీటీసీ బుడిగె పెంటయ్య గౌడ్ పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇలాంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మరియు ఈ వైద్య శిబిరం నిర్వహించిన శ్రీ వినాయక ఫౌండేషన్ మరియు వివేకానంద యువజన సంఘం వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బింగి బాలరాజు,రమేష్,పెంటయ్య,నరహరి,భాస్కర్,నగేష్,శివకుమార్,హరీష్,శ్రీ వినాయక ఫౌండేషన్ చైర్మన్ ఆడెపు కంటి వైద్య నిపుణులు డాక్టర్ నవనీత,దంత వైద్యులు డాక్టర్ భరత్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# డివైడర్ పైకి దూసుకు వెళ్లిన కారు.. తృటిలో తప్పిన ప్రమాదం



**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (సెప్టెంబర్.25) జనసముద్రం న్యూస్**
ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి వరంగల్ జాతీయ రహదారి పైన తృటి లో తప్పిన పెను ప్రమాదం.వరంగల్ నుండి హైదరాబాద్ వైపు వస్తున్న టీఎస్08 జేఎల్ 5952 నెంబర్ గల స్విఫ్ట్ కార్ లారీ ని ఓవర్ టేక్ చేయబోయి అదుపు తప్పి కుడి వైపు తిరగడంతో ఏపీ29 టియు 6777 నెంబర్ గల లారీ ముందు భాగం తగిలి డివైడర్ డీ కొట్టి డివైడర్ పైకి ఎక్కిన కార్.కార్ లో తల్లి కొడుకు ఇద్దరు ప్రయాణం చేస్తున్నారు ఇరువురికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు.దీనితో రహదారి పై వరంగల్ నుండి హైదరాబాద్ వచ్చే వాహనాలు ట్రాఫిక్ జామ్ అవ్వటం తో ట్రాఫిక్ పోలీస్ లు ట్రాఫిక్ క్లియర్ చేశారు.

# నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు

- ఆర్డీవో రామ్మూర్తి నాయబ్ తాసిల్దార్ దేవేంద్రకు ఘన సత్కారం





**జన సముద్రం న్యూస్, కోహెడ, సెప్టెంబర్ 25: ( కోహెడ ప్రసాదరావు)**
నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు లభిస్తుందని ఆర్డీవో రామ్మూర్తి అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తహసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తాసిల్దార్ (డిప్యూటీ తాసిల్దార్) గా పనిచేస్తున్న యెర్ర దేవేంద్ర ఉద్యోగ విరమణ సందర్భంగా ఆర్డీవో రామ్మూర్తి పై విధంగా అన్నారు. ఉద్యోగములో చేరిన ప్రతి ఒక్కరికి ఉద్యోగ విరమణ అనివార్యమని ఆయన అన్నారు. అయితే ప్రజల్లో మమేకమై ఉద్యోగ బాధ్యతలను, విధి నిర్వహణను పవిత్ర అంకితభావంతో పనిచేసిన వారికే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు. డిప్యూటీ తహసిల్దార్ గా పదవీ విరమణ పొందుతున్న యెర్ర దేవేంద్ర సహితం ఈ కోవలోకి చెందినదేనని ఆయన కొనియాడారు. డిప్యూటీ తాసిల్దార్ గా రెవిన్యూ శాఖలో సేవలు అందించారని ఆయన కొనియాడారు. ఉద్యోగ సర్వేసులో ఎలాంటి రిమార్కులు లేకుండా అంకితభావంతో పనిచేశారని కీర్తించారు. 2003 లో హుజురాబాద్ రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల విభాగం జూనియర్ అసిస్టెంట్ గా విధుల్లో చేరిన ఎర్ర దేవేంద్ర, కోడిమ్యాల రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొంది, తదనంతరం హుజురాబాద్, సైదాపూర్ రెవెన్యూ కార్యాలయాల్లో సేవలందించిన అనంతరం హుస్నాబాద్ రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ (నాయబ్ తాసిల్దార్) గా పదోన్నతి పొందారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలోనూ పనిచేసి సంవత్సరం క్రితం కోహెడ రెవెన్యూ కార్యములోకి బదిలీపై వచ్చారు. ఉద్యోగ ప్రస్థానంలో పలువురు ఉన్నతాధికారుల ప్రశంసలను అందుకోవడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండి మంచి పేరు సంపాదించుకున్నారు. ఉద్యోగ విరమణ సమావేశం బుధవారం స్థానిక వెంకటేశ్వర గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్మూర్తి, ఎమ్మార్వో షబీర్ అహ్మద్ ఖాన్, రిటైర్డ్ ఎమ్మార్వో శంకరయ్య, ఏవో రహమాన్, డిప్యూటీ తాసిల్దార్ రుక్మిణి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, డిప్యూటీ తహసిల్దార్ యెర్ర దేవేంద్ర కుటుంబ సభ్యులు కుమారుడు డాక్టర్అజయ్ కుమార్– హరి చందన, మెకార్తి సాహితి– సంతోష్ పటేల్, వంగ కీర్తన–శ్రీధర్ రెడ్డి, అర్జున్ పటేల్, అమిత్ రెడ్డి, సమన్వి పటేల్, ప్రజ్ఞ పటేల్ బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, రెవెన్యూ సిబ్బంది హాజరయ్యారు.

# మల్కాజిగిరి చక్రబంధం నుంచి విముక్తి లక్ష్యంగాలిఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 26**
మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి వినాయక్ నగర్ డివిజన్లోని మాజీ కార్పొరేటర్ బద్దం పుష్పలత, పరశురాం రెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధి కై చేపట్టిన అనేక ప్రాధాన్యమైన అభివృద్ధి పనుల గురించి ఈ సందర్భంగా వివరించారు. ముఖ్యంగా మల్కాజిగిరి చక్రబంధం నుంచి విముక్తి లక్ష్యంగా పెద్ద మొత్తంలో నిధులు రాబట్టి, అనేక ప్రాజెక్టులకు అనుమతులు పొందిన విషయాలను తెలియజేశారు.

**ముఖ్య అభివృద్ధి పనులు:**
1. వాజ్పేయి నగర్ ఆర్ యు బి (అండర్పాస్): రూ.74.47 కోట్లు ఇందులో జలమండలికి రూ.10 కోట్లు భూముల యాక్విజిషన్కు రూ.8 కోట్లు విద్యుత్ శాఖకు రూ.3 కోట్లు సర్వీస్ రోడ్లు, డ్రైనేజీ: రూ.85 లక్షలు నిర్మాణ లక్షణాలు: వెడల్పు 9 మీటర్లు, ఎత్తు 5 మీటర్లు, పొడవు 103 మీటర్లు 2. ఆర్.కే.పురం ఫ్లైఓవర్: రూ.210 కోట్లు, ఆర్.యు.బి: రూ.35 కోట్లు 3. ఏఓసి రోడ్లు అభివృద్ధి: రూ.464 కోట్లు భూమి మార్పిడి (ల్యాండ్ స్వాప్): రూ.442 కోట్లు 4. తుర్కపల్లి ఆర్ యు బి రూ.5 కోట్లు 5. జనప్రియ ఆర్ యు బి: రూ.6.6 కోట్లు 6. గౌతమ్ నగర్ ఆర్ యు బి రూ.28 కోట్లు 7. గౌతమ్ నగర్ 5 ఎం ఎల్ డి రిజర్వాయర్: రూ.14.95 కోట్లు 8. సఫిల్గూడ యూపీహెచ్సీ:500 గజాల ప్రభుత్వ స్థలం రూ.1.43 కోట్లు మంజూరు 9. జిల్లా కోర్టు భవనం నిర్మాణం: రూ.42 కోట్లు 10. అల్వాల్ ఫైర్ స్టేషన్ ప్రభుత్వ భూమి కేటాయింపు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీలో ఆమోదం కోసం కృషి. 11. డిగ్రీ కాలేజ్ మౌలిక వసతులకు రూ.2 కోట్లు మంజూరు జిల్లా కలెక్టర్ మను చౌదరి సహకారంతో. 12. విద్యుత్ శాఖ అభివృద్ధి పనులు:రూ.42 కోట్లు, సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు, సింగిల్ ఫేస్ టు త్రీ ఫేస్ మార్పిడి. 13. జిహెచ్ఎంసి ద్వారా:అనేక సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్లు నిర్మాణం. అన్ని అభివృద్ధి కార్యక్రమాల సాధనలో మద్దతుగా ఉన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి కి, జిహెచ్ఎంసి, రైల్వే శాఖ, విద్యుత్ శాఖ, పలు శాఖల అధికారులకు, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు, నాయకులు, సిబ్బందికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. కార్పొరేటర్ మేకల సునీత, రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఏకే మురుగేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, జెఎసి వెంకన్న, జీకే హనుమంతురావు, రాము యాదవ్, చిన్న యాదవ్, ఉస్మాన్, శివ గౌడ్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు, యువత, మహిళలు ఈ సమావేశంలో హాజరయ్యారు.

# ఆర్ టి ఏ.కార్యాలయం కొరకు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 25 నల్గొండజిల్లా. దేవరకొండ**
దేవరకొండ నియోజకవర్గంలో ఆర్ టి ఏ(రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ) కార్యాలయం ఏర్పాటు కొరకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ప్రజా ప్రతినిధులు,ఆర్ టి ఏ. అధికారులతో కలిసి స్థల పరిశీలన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,డీటీసీ డాక్టర్ వాణి,డి టిఓ. లావణ్య, డిప్యూటీ తహసిల్దార్ ప్రశాంత్.ఎం వి ఐ. కొండయ్య, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గ మాత దేవి బ్రహ్మోత్సవాలకు సినీ నటిని శ్యామల ఆహ్వానించిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం ఎక్కయిపల్లి గ్రామంలో యువ నాయకులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో దుర్గామాత తల్లి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు ఈరోజు హైదరాబాదులో సినీనటి శ్యామల గారిని మా గ్రామానికి మరియు బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు శేఖర్ యాదవ్ సురేష్ వెంకీ మామ బన్నీ పాల్గొన్నారు

# గ్రేవ్ కేసుల్లో నిందితులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా భాద్యతగా పనిచేయాలి

- నేను సైతం కార్యక్రమంలో భాగంగా సీసి కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలి
- అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్





**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్:25**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు ముందుగా కార్యాలయ పరిసరాలను పరిశీలించారు అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు కోడిపందాలు పేకాట బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ ప్రదేశంలో నేను సైతం కార్యక్రమంలో భాగంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు గ్రేవ్ కేసుల్లో నిందితులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా భాద్యతగా పనిచేయాలని తెలిపారు పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సరిహద్దు పోలీస్ స్టేషన్ కాబట్టి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పారు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ నాగరాజురెడ్డి ఎస్ ఐ యాయాతి రాజు అఖిల దమ్మపెట ఎస్ ఐ సాయి కిషోర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 109వ జయంతి వేడుకలు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 26**



కూకట్‌పల్లి బీజేపీ క్యాంప్ కార్యాలయంలో పండిత్ దీన దయల్ ఉపాధ్యాయ 109 వ జయంతి వేడుకలు ఘనంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజేశ్వరరావు దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ తత్వాన్ని దేశానికి అందించిన మహానుభావుడు. సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతి కోసం ఆయన జీవితాంతం పోరాటం చేశారు. ఆ మహనీయుడి బాటలో నడుస్తూ ప్రధాని నరేంద్ర మోదీ ఆత్మనిర్భర్ భారత్, సబ్కా సాథ్ సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్ అనే నినాదాలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు అని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు సిహెచ్. శ్రీనివాస్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు,యువ మోర్చా నాయకులు అక్కినపల్లి సాయికుమార్,డివిజన్ నాయకులు కట్ట శంకర్ రెడ్డి, వీరన్ కుమార్, రమణారెడ్డి, మంజునాథ్, ఫణీంద్ర శర్మ, బచాత్తర్ సింగ్, భగవాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాలు (A4) లకు 2025- 27 సంవత్సరానికి సంబంధించిన టెండర్ దరఖాస్తులు సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ 18 వరకు స్వీకరించనున్నారు

**జనసముద్రం న్యూస్ జగిత్యాల నియోజకవర్గం**



సెప్టెంబర్ 2 మద్యం దుకాణాల డ్రా ను కలెక్టర్ ఆధ్వర్యంలో అక్టోబర్ 23 నాడు తీయనున్నారు. దీనికి సంబంధించి జగిత్యాల జిల్లాలో గల 71 షాపులకు గాను 14 గౌడ కులస్తులకు ,8 ఎస్సీలకు కేటాయించారు. ఇట్టి 22 షాపులకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ సూపరిండెంట్, జిల్లా బిసి సంక్షేమ శాఖ , జిల్లాఎస్సీ సంక్షేమ శాఖ అధికార్ల ఆధ్వర్యంలో గౌడ మరియు ఎస్సీ రిజర్వేషన్ల కోసం డ్రా తీయడం జరుగుతుంది. వైన్ షాప్ అప్లికేషను సెప్టెంబర్ 26 నుంచి తీసుకోనున్నారు ఒక్కొక్క అప్లికేషన్ ఫీజు రూ .300000 కాగా మద్యం దుకాణాల గడువు 2025-2027 రెండు సంవత్సరాలకు ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా ప్రొబేషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఏ . సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సిఐ సిహెచ్. రాజమౌళి, జగిత్యాల సిఐ వై .సర్వేశ్వరరావు, ఎస్ఐలు మేఘమాల, రాజేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్: 25 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**





స్వచ్ఛత అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదని ప్రతి పౌరుడు నిరంతరం ఆచరించాల్సిన బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు పరిశుభ్రతా కార్యక్రమాలు సమాజంలో నిత్యకృత్యంగా కొనసాగితేనే ఆరోగ్యవంతమైన శుభ్రమైన పచ్చదనంతో కూడిన వాతావరణం ఏర్పడుతుందని ఆయన పౌరులకు పిలుపునిచ్చారు భారత ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్రత్యేక శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన జిల్లా అధికారులు అధ్యాపకులు విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు విశ్వవిద్యాలయం ఆవరణలో గడ్డిని పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రతను కాపాడే దిశగా అందరూ కలసికట్టుగా శ్రమదానం చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటి నుండి సమాజం వరకు ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి ఇంటి వద్దే చెత్తను వేరు వేరు డబ్బాలలో వేసి సక్రమంగా పారవేయాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయరాదు అని అన్నారు. మురుగు కాలువల్లో చెత్త పడితే నీటి ప్రవాహం ఆగిపోతుంది, దాంతో దోమల పెరుగుదల, పలు రకాల వ్యాధుల వ్యాప్తి జరుగుతుంది కాబట్టి ఈ విషయంపై ప్రతి పౌరుడూ జాగ్రత్తగా ఉండాలి అని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతేనని, సమాజం పరిశుభ్రంగా ఉండేలా అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులతో పాటు విద్యార్థులు, యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటే భవిష్యత్ తరాలకు పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన సమాజాన్ని అందించగలమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛతకు కట్టుబడి ప్రతిజ్ఞ చేసి, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ముందడుగు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఏడి మైన్స్ దినేష్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఏడి రమేష్, మెప్మా పీడీ రాజేష్ మరియు జిల్లా ఉద్యోగులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రా పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాల కేటాయింపు

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25:**



మంచిర్యాల జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్.సి., ఎస్.టి., గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ- మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపల్ ప్రాంతంలోని 6 మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన కాకుండా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి. లకు 11, 22, 26, 36, 42, 45, 61, 64, 65, 67 నంబర్లు గల దుకాణాలు, గౌడ కులస్తులకు 9, 13, 29, 31, 37, 59 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని తెలిపారు.

# ప్రతి రైతుకు అవసరమైన యూరియా అందించాలి దేవరకొండ :ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25 నల్గొండ జిల్లా. దేవరకొండ**



దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే అధికారిక క్యాంప్ కార్యాలయంలో అదనపు ఎస్పీ మౌనిక.ఆర్ డి ఓ. రమణా రెడ్డి మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజవర్గంలో ప్రస్తుతం ఉన్న యూరియా నిల్వల గురించి వ్యవసాయ అధికారులకు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో యూరియా సరఫరా చేయని కారణంగానే రైతులు ఇబ్బందులు పడుతున్నారని,జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు సరిపడా యూరియా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో యూరియా నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. కొందరు ప్రతిపక్ష నాయకుల కుట్రలతో యూరియాపై లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా అందేలా చూడాలన్నారు. ప్రైవేట్ డీలర్ల వద్ద నిల్వలను తనిఖీ చేస్తూ రైతులకు సరఫరా చేసేలా చూడాలన్నారు. ఈ ప్రాంత రైతులకు కేటాయిస్తున్న యూరియా బ్లాక్ మార్కెట్ కు, దళారులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు ఎవరు ఆందోళన పడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఎకరాకు యూరియా అందిస్తుందని చెప్పారు. అధికారులు రైతులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,అదనపు ఎస్పీ మౌనిక,ఆర్ డి ఓ.రమణా రెడ్డి, ఏ డి ఏ.శ్రీలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పి ఏ సి ఎస్.చైర్మన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిక్కు నాయక్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,అన్ని మండలాల.ఏఓ. లు.సి ఈ ఓ. లు,పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ, అనుమతి కాలానికి సంబంధించిన కొత్త ఎ 4 రీటైల్ మద్యం దుకాణాల కేటాయింపు నోటిఫికేషన్ విడుదల..

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



తెలంగాణ ప్రభుత్వం ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ, యాదాద్రి భువనగిరి జిల్లా 2025%-%27 అనుమతి కాలానికి సంబంధించిన కొత్త ఎ 4 రీటైల్ మద్యం దుకాణాల కేటాయింపు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం, యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఎ 4 రీటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు గాను లాటరీ డ్రా జిల్లా కలెక్టర్ సమక్షంలో ఈ రోజు నిర్వహించబడింది. కేటాయింపు వివరాలు (మొత్తం 82 దుకాణాలు): ఓపెన్ కేటగిరీకి: 53 గౌడ కులస్తులకు: 21 షెడ్యూల్డ్ కులాలకు: 7 షెడ్యూల్డ్ తెగలకు: 1 ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి, అలాగే జిల్లా ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు. పారదర్శకత కోసం మొత్తం ప్రక్రియ వీడియో రికార్డు చేయబడింది. జిల్లా నిషేధ ఎక్సైజ్ అధికారి యాదాద్రి భువనగిరి జిల్లా

# విద్యార్థిని అభినందించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్. 25నల్గొండ జిల్లా. దేవరకొండ**




మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలలో అర్హత సాధించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్నాటి రవికుమార్ కూతురు కర్నాటి తస్యశ్రీ నీ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అభినందించారు. అనంతరం తస్యశ్రీ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉన్నత విద్యలో రాణించాలని ఆయన కోరారు. విద్యార్థులకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ వడత్య బాలు, తదితరులు ఉన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న పొట్టోల శ్యామ్ గౌడ్

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 25 జనసముద్రం న్యూస్**



బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామంలో పోగాకు కృష్ణ తండ్రి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు దండం ప్రభాకర్,మంచాల కుమార్,పోగాకు బాలరాజు, నెమరగోముల నగేష్, చిన్న గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రేషన్ డీలర్లకు రావాల్సిన కమిషన్ ఇవ్వకపోతే అక్టోబర్ ఫస్ట్ నుండి నిరవధిక సమ్మె ...

- రెషన్ డీలర్స్ సమస్య లను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి వినతి....
- రేషన్ డీలర్ జిల్లా అధ్యక్షులు ఎలగల రాజయ్య

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**



యాదాద్రి భువనగిరి జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ అందరికీ గత ఆరు నెలల గా ప్రభుత్వం నుండి డీలర్లకు ఇవ్వవలసిన కమిషన్ రాక నానా అవస్థలు పడుతున్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద పండుగ గా జరుపుకునే బతుకమ్మ దసరా పండుగలకు కొత్తబట్టలతో పండుగ జరుపుకోవడానికి డబ్బులతో కూడుకున్న పని కాబట్టి , గత ఆరు నెలల నుండి కమిషన్ రాకున్నా డీలర్లు అప్పుచేసి షాపు కిరాయి మరియు కరెంటు బిల్లు హమాలీ చార్జీలు డీలర్ చేతి కింద పనిచేసే అసిస్టెంట్ కు అప్పులు చేసి దుకాణం నడిపించే పరిస్థితి ఏర్పడ్డది. ఈ నెల ఆఖరి లోపు తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రేషన్ డీలర్లకు రావాల్సిన కమిషన్ ఇవ్వకపోతే అక్టోబర్ ఫస్ట్ నుండి నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వ యంత్రాంగానికి తెలియపరుస్తా ఉన్నాం . దేశంలోనే తెలంగాణ రాష్ట్ర పౌరసరపాల శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర రేషన్ డీలర్లు తెలంగాణలో ఉన్నటువంటి 90 శాతం మందికి ప్రతినెల సన్నబియ్యం ఇచ్చి వారి ఆకలి తీర్చడానికి రాష్ట్ర రేషన్ డీలర్లు ముందుండి పని చేస్తూ ఉన్నారు కానీ ఈరోజు బజార్లో పడి అప్పుల ఊబిలో మునిగిపోతున్నారు . దయచేసి ఇకనైనా ప్రభుత్వం ఆలోచించాలి.. న్యాయంగా మేము పని చేసినదానికి మాకు వచ్చే కమిషన్ ఇవ్వమని అడగడం జరుగుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి రాకముందు , తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్లకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వస్తే రాష్ట్రంలో ఉన్న ప్రతి రేషన్ డీలర్ కు రు,, 5000 ల రూపాయల గౌరవ వేతనం, ఇప్పుడు ఇస్తున్నా , క్వింటాల్ కు రు 140 రూపాయలకు బదులుగా ప్రతి క్వింటాల్ కు 300 రూపాయల కమిషన్ ఇస్తామని చెప్పడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు దాటిన ఇచ్చినా మాట నిలబెట్టుకోలేకపోతున్నారు. సరే ఏది ఏమైనా మేము పని చేసిన దానికి , మాకు రావలసిన కూలీ మాత్రమే అడుగుతున్నాం తప్ప గొంతెమ్మ కోరికలు కాదు ఇది ప్రభుత్వం ఆలోచించాలి.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా**

**(సెప్టెంబర్.25) జనసముద్రం న్యూస్**





భూధాన్ పోచంపల్లి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.జలాల్ పూర్ గ్రామంలో హెచ్ఎండిఏ నిధులు 20లక్షల రూపాయలతో,ఎస్సీ సబ్ ప్లాన్ 15 లక్షల రూపాయలతో, ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి,10లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో పూర్తి అయిన సీసీ రోడ్డును ప్రారంబించారు.మెహర్ నగర్ గ్రామంలో 22 లక్షల రూపాయాల హెచ్ఎండీఏ నిధులతో,10 లక్షల రూపాయల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.గోసుకొండ గ్రామంలో 40 లక్షల రూపాయల హెచ్ఎండీఏ నిధులతో,ఎస్సీ సబ్ ప్లాన్ 10 లక్షల రూపాయలతో, ఎన్ ఆర్ ఈజీఎస్ 10 లక్షల రూపాయలతో,స్కూల్ కిచెన్ షెడ్ 25 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.రామలింగంపల్లి గ్రామంలో 20లక్షల రూపాయల హెచ్ఎండీఏ నిధులతో,జిపి బిల్డింగ్ 20 లక్షల రూపాయలతో,ఎస్సీ సబ్ ప్లాన్ 5 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.అనంతరం పోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో లబ్దిదారులకు 20,64,000 రూపాయల 57 సియం ఆరెఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసారు.

# పది రోజులుగా ఆమరణ నిరాహార బీసీ బిడ్డ అశోక్

- ప్రభుత్వ తీరుపై బొంకూరి రాజు తీవ్రంగా విమర్శించారు

**జనసముద్రం న్యూస్ 24 సెప్టెంబర్ 2025 ఎల్కతుర్తి మండలం**




తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగుల హక్కుల కోసం గత పది రోజులుగా రాష్ట్ర రాజధాని కేంద్రంగా బీసీ బిడ్డ అశోక్ సార్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షపై ప్రభుత్వం స్పందించక పోవడాన్ని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు తీవ్రంగా విమర్శించారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి ప్రదర్శించడం అత్యంత శోచనీయమని తెలిపారు. అధికార పార్టీ ఇచ్చిన హామీల మేరకు తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి కనీసం 50 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ప్రకటించాలని, అన్ని విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అశోక్ సార్ గత పది రోజులుగా ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా నిరాహార దీక్ష కొనసాగిస్తుండటం ఆందోళనకరమని రాజు పేర్కొన్నారు. ఉస్మానియా ఆసుపత్రికి తరలించినప్పటికీ, ప్రభుత్వం స్పందించే వరకు దీక్ష విరమించబోనని అశోక్ సార్ పట్టుదలగా కొనసాగించడంతో ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమమవుతోందని తెలిపారు. బీపీ, షుగర్ సమస్యలతో బాధపడుతున్న అశోక్ సార్ జీవితం ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.ప్రభుత్వం మొండి వైఖరి వదలకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత, విద్యావంతులు కలసి తీవ్ర ఆందోళనలు చేపడతారని బొంకూరి రాజు హెచ్చరించారు. నిరుద్యోగుల హక్కులను కాపాడేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ వైద్యకళాశాలల ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలి -ఆర్డీఓకు జెవివి వినతి




రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలను ప్రైవేటికరణను వెంటనే నిలుపుదల చేయాలని, కొత్తగా నిర్మించమోయే ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ పద్ధతి ద్వారా కాకుండా ప్రభుత్వమే నిర్వహించాలని జనవిజ్ఞానవేదిక నాయకులు గురువారం ఆత్మకూరు ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య కళాశాలలను పీపీపీ పద్ధతి ద్వారా నిర్వహించడం అనేది చాలా ప్రమాదకరమైందని, దీని ద్వారా వైద్య విద్య పేద మధ్య తరగతి విద్యార్థులకు అందని ద్రాక్షగా మారుతుందన్నారు. వైద్యరంగం వ్యాపార రంగంగా మారుతుందన్నారు. సేవాభావంతో నిర్వహించాల్సిన వైద్య వృత్తిని ప్రైవేట్ కళాశాలల్లో భారీమొత్తంలో ఫీజులు చెల్లించి వైద్య విద్యను అభ్యసించే వైద్యులు సమాజ సేవ చేసేందుకు ముందుకొచ్చే అవకాశముండదన్నారు. దీంతో పేద, మధ్య తరగతికి భారంగా ఉన్న వైద్యం మరింత భారమవతుందన్నారు. అంతేకాకుండా కళాశాలల్లో సీట్ల కేటాయింపులో అమలు చేయాల్సిన రిజర్వేషన్ ను కూడా అమలు చేయలేని పరిస్థితి నెలకొంటుందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో వైద్య విద్యను అభ్యసించిన సమయంలోనే పేద మధ్య తరగతి కుటుంబాలకు అందని వైద్యం ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసిన తరువాత పూర్తిగా అందదని అన్నారు. వైద్య విద్యను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జు, జెవివి నాయకులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ సంధాని, సాధిక్ హుస్సేన్, సంధాని, ముజీబ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాడికల్స్ రగల్ జెండా కడారి

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25**





తంగళ్ళపల్లి రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామం పెద్దపెల్లి తొలిపోరు పిడికిలి కోట దేవన్న స్ఫూర్తి కుక్కల గూడూరు పోరు సైరన్ గడిల దాడిలో ముందడుగు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కాదారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోస గోపన్న సాదు మరో కేంద్ర కమిటీ సభ్యులు రామచంద్ర రెడ్డి ఆలియాస్ రాజు దాదా వి కాల్ చతిస్గఢ్ నారాయణపూర్ జిల్లా అంబుజ్ మాడ్ అడవుల్లో కేంద్ర మిలిటరీ బలగాలు చేసిన ఎన్కౌంటర్లో మృతి చెందిన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం చర్చనీయాశంగా మారింది అయితే కడారి సత్యనారాయణరెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావు పల్లి లో పుట్టారు ఎల్లారెడ్డిపేట మండలంలో పదవ తరగతి వరకు చదివి పెద్ద చదువు కోసం సత్యనారాయణ రెడ్డి పెద్ద పెల్లికి చేరారు 1974 చివర ఎమర్జెన్సీ లోనే పిడి ఎస్క్ విద్యార్థి సంఘం నుంచి రాడికల్ విద్యార్థి సంఘం పశ్చిమ బెంగాల్లో మృతి చెందిన పెద్దపల్లి వాస్తవ్యులు మల్లపాజుల కోటేశ్వరరావు అలియాస్ ప్రహ్లాద్ పెద్దపెల్లి తొలి సెంట్రల్ ఆర్గనైజర్ 1982లో కిలా వనపర్తి ఎన్కౌంటర్లో చనిపోయిన భయం దేవేందర్ రెడ్డి ప్రస్తుతానికి మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న నేతలంతా పెద్దపల్లి ప్రభుత్వ హైస్కూల్ ఐటిఐ వేదికలుగా 1975-77 మధ్యకాలంలో రాడికల్ విద్యార్థి మరోవైపు శాస్త్రీయ నినాదంతో విద్యార్థులకు సరిపడు విద్యా బోధన స్కాలర్షిప్ పెంపు సమస్యలపై ఆర్ ఎస్ యు నాయకునిగా బాధ్యతలు చేపట్టి పెద్దపెల్లి ఐటిఐ లో ఎలక్ట్రిషన్ పిట్టర్ గా చదువుతూనే సత్యనారాయణ ఆర్ ఎస్ యు నిర్మాణంలో రాడికల్స్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు కేశో రామ్ ఫ్యాక్టరీ కాలనీలో వార్ సాయుధ దళం అసలుద్దీన్ లీడర్ ను తుపాకులతో కాల్చి చంపారు ఈ హత్య కేసులో మల్ల వాజుల కోటేశ్వరరావు బయప్ దేవేందర్ రెడ్డి మరికొందరి నేతలతో పాటు కదారి సత్యనారాయణ రెడ్డి పేరును సైతం పోలీసులు చేర్చడంతో అజ్ఞాతంలోకి వెళ్లారు 1979 డిసెంబర్ లో రాడికల్స్ పోరాటాలలో రాటు తేలేడు ఈనెల 21న జరిగిన ఎన్కౌంటర్లో కడారి సత్యనారాయణ రెడ్డి ఛత్తిస్ గడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్కౌంటర్లో మృతి చెందిన కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి కాడారి సత్యనారాయణ అలియాస్ కోస చనిపోయారు అతని మృతదేహాన్ని తీసుకురావడానికి సత్యనారాయణ రెడ్డి తమ్ముడు కర్ణాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు చత్తీస్గఢ్ లోని నారాయణపూర్ వెళ్లారు అక్కడి ఎస్పీ బుధవారం పోస్టుమార్టం చేసిన తర్వాత కుటుంబ సభ్యులకు అప్ప చెప్తామని తెలిపారు తేదీ 25 గురువారం మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది ఈ మేరకు కొద్దిసేపటి క్రితం కోస సొంత గ్రామమైన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావు పల్లె గ్రామానికి చేరుకుంది మృతదేహాన్ని చూడగానే కుటుంబ సభ్యులు బోరుణ విలపించారు గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కోసాను కడసారి చూసేందుకు తరలివచ్చారు దీంతో గోపాలరావుపల్లి జనసంద్రంగా.

# గాయత్రిదేవి అలంకారంలో జ్వాలాముఖి అమ్మవారు

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో జరుగుతున్న వేడుకల్లో గురువారం జ్వాలాముఖి అమ్మవారు గాయత్రిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గాయత్రిదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉభయకర్తలుగా కొలగాని భాస్కర్ రావు- రమణమ్మ, కొలగాని వెంకటేశ్వరరావు-శిల్ప, కొలగాని ప్రసాద్ లక్ష్మి, చాతుర్య కౌషిక్, జ్వాలా మోక్షిత్ వ్యవహరించారు. ధనలక్ష్మి అలంకారంలో వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి ఆలయంలో జరుగుతున్న వేడుకల్లో గురువారం అమ్మవారు ధనలక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు ధనలక్ష్మి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని తమను చల్లగా చూడాలంటూ వేడుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# తక్షణ సహాయం అందచేత



ఆత్మకూరు మండలం, నువ్వూరుపాడు పంచాయతీ, అంబేద్కర్ కాలనీకి చెందిన సంఖ్యా ప్రసాద్ అనే యువకుడు బుధవారం గుండెపోటుతో మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులకు గడ్డం శ్రీనివాసులరెడ్డి గురువారం ఆందచేశారు. పాత జంగాలపల్లి గ్రామస్థుడు దివంగత గడ్డం విజయ భాస్కర్ రెడ్డి గత మూడేళ్లుగా నువ్వూరుపాడు పంచాయితీలో మరణించిన వారికి అంత్య క్రియల నిమిత్తం తమ వంతుగా రూ.5వేలు తక్షణ ఆర్థిక సహాయాన్ని ఆనవాయితీగా అందజేస్తూ వచ్చారు. విజయ భాస్కర్ రెడ్డి అనారోగ్యంతో ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన జ్ఞాపకార్థంగా వారి సోదరుడు గడ్డం శ్రీనివాసులు రెడ్డి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ సంఖ్యా ప్రసాద్ కుటుంబ సభ్యులకు రూ.5వేలు తక్షణ ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా చనిపోయిన వారి కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా కొనసాగుతున్న దుర్గా నవరాత్రి ఉత్సవాలు

**జనసముద్రం న్యూస్, కోహెడ, సెప్టెంబర్ 25 :(కోహెడ ప్రసాదరావు )**



శరన్నవరాత్రి పర్వదినం పురస్కరించుకుని దుర్గా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని కోహెడ ధర్మసాగర్ పల్లి, తీగలకుంటపల్లి, బస్వాపూర్, శనిగరం, రామచంద్రపురం గ్రామాల్లోని ముఖ్య కూడళ్ళ వద్ద ఏర్పాటుచేసిన అలంకృత మండపాల్లో దుర్గాదేవిని కొలువు తీర్చారు. నిత్యం పూజా కార్యక్రమాలతో భక్తులు అమ్మవారిని కొలుస్తున్నారు. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమాలకు హాజరై భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజా కార్యక్రమాలు వివిధ రకాల నైవేద్యాలు తో కొలుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తుంది. చండి హోమములు, కుంకుమ పూజలు, అన్నదానం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో అమ్మవారిని కొలుస్తున్నారు.

# దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి




ఆత్మకూరు మున్సిపల్ బస్టాండ్ వద్ద బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపిన వ్యక్తి దీన్ దయాల్ అని కొనియాడారు. ఆయన చరిత్రను ప్రతి ఒక్కరు చదవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఏఎంసీ చైర్మన్ కుడుముల సుధాకర్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు కరటంపాటి సుధాకర్ పట్టణ బిజెపి అధ్యక్షులు నున్న సంతోష్ కుమార్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ ఆర్థిక వ్యవస్థ మార్పుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టాలి

**- కరెన్సీ - భూమి - విలువైన లోహల పై సమీక్ష జరగాలి...**
**- విప్లవాత్మక మార్పులతో బారత దేశం వెలిగిపోతుంది...**
**- ప్రజా సంకల్ప వేదిక వైస్ ప్రెసిడెంట్ జలిపిటి వీరాంజనేయులు**



రాయచోటి ఘనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25

భారత ఆర్థిక వ్యవస్థలో పారదర్శకత – బ్లాక్ మనీ నిర్మూలనకు ప్రజా సంకల్ప వేదిక, రాష్ట్ర మీడియా అండ్ జెర్నలిజం వైస్ ప్రెసిడెంట్ లిజరిపిటి వీరాంజనేయులు తన కార్యాలయం నందు మీడియా ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు దేశ అభివృద్ధిని అడ్డుకుంటున్న ప్రధాన అడ్డంకి బ్లాక్ మనీ అనేది అందరికి తెలిసిన విషయం అయిన ఎవరికీ పట్టింపులేని పాలన వ్యవస్థ మనది. కొన్ని కఠోర నిర్ణయాలు భారత ప్రభుత్వం తీసుకుంటే కొన్ని సంవత్సరాలలోనే ప్రపంచంలో దేశం వెలిగిపోయే అవకాశాలు ఉంటాయి.

**1. కరెన్సీపై "వాలిడిటీ డేట్" విధానం**

ప్రతి నోటుపై కాలపరిమితి ఉంచడం ద్వారా, నిర్దిష్ట కాలం తర్వాత ఆ నోటు ఆటోమేటిక్‌గా చెల్లుబాటు కాదని స్పష్టంగా ప్రజల కు అర్థం అవుతుంది. డబ్బు బ్లాక్ చేసే వారికి ఇటువంటి ప్రక్రియ ఒక పిడుగుపాటు లాంటి ది అవుతుంది. దీని వల్ల పెద్ద మొత్తంలో నగదును దాచిపెట్టే అవకాశం తగ్గిపోతుంది. వ్యాలీడ్ మని రాకతో కరెన్సీ మార్చే సమయంలో బ్యాంకింగ్ వ్యవస్థలోకి పలు మార్పులు వచ్చి నగదు పెద్ద ఎత్తున జమ అయి డబ్బు లావాదేవీలపై కంట్రోల్ వచ్చి డిజిటల్ మని అవకాశం పెరుగుతుంది. బ్లాక్ మని అనేది ఎక్కడ కనిపించే అవకాశం ఉండదు.

**2. బంగారం మరియు ఇతర లోహ ఆస్తులపై డిక్లరేషన్ తప్పనిసరి**

ప్రజలు లేదా సంస్థలు కలిగిన బంగారం/విలువైన లోహాలును తప్పనిసరిగా ప్రజలు, ఆయా సంస్థలు ప్రభుత్వానికి డిక్లేర్ చేయాలి. డిక్లేర్ చేసిన బంగారం, ఇతర విలువైన లోహ వస్తువులనే నిజమైన ఆస్తిగా ప్రభుత్వం పరిగణించాలిబీ మిగతా ప్రకటించని ఆస్తులను చట్టపరంగా జప్తు చేయాలి...ఇది అక్రమ బంగారంకొనుగోలు–విక్రయాలను నియంత్రిస్తుంది.

**3. భూమిపై గరిష్ట సీలింగ్**

ఒక వ్యక్తి లేదా సంస్థకు గరిష్ట భూమి పరిమితి విధించాలి. ఎక్కువ భూమి వ్యక్తులు, సంస్థలు ఒకే దగ్గర కేంద్రీకృతం అవ్వడం వల్ల ఆహార భద్రతకు దారి తీస్తుంది. పేదలకు భూమి దూరం అవుతుంది. ఈ సీలింగ్ వల్ల భూ సమానతకు మేలు చేస్తుంది.

**4. వృధా భూములపై పన్నులు**

వ్యవసాయం చేయని భూములపై అధిక పన్ను విధించడం ద్వారా, భూమిని ఖాళీగా ఉంచకుండా రైతులు, యజమానులు వ్యవసాయం చేసే అవకాశం ఉంటుంది వ్యవసాయ వినియోగం పెరిగి ఆహార ఉత్పత్తి పెరుగుతుంది.

**5. రియల్ ఎస్టేట్ నియంత్రణ**

వ్యవసాయానికి పనికిరాని భూములకే రియల్ ఎస్టేట్ అనుమతులు ఇవ్వాలి. ఈ విధానం వల్ల పచ్చని భూములు రక్షింపబడతాయి, అనవసర రియల్ ఎస్టేట్ విస్తరణ తగ్గుతుంది. ఒకే కుటుంబం ఒక నిర్దిష్ట స్థలంలో వారికి సరిపడే బహుళ అంతస్థుల భవనాలల్లో వారి ఉమ్మడి కుటుంబాలు వ్యక్తిగా అదే భవనాల్లో ఉంటే భూమి అనవసర వినియోగం తగ్గుతుంది. ఉమ్మడికుటుంబవ్యవస్థ బాగుపడుతుంది.

**ప్రభుత్వానికి లాభాలు**

బ్లాక్ మనీ చలామణి తగ్గిపోతుంది. ఆదాయ పన్ను వసూళ్లు పెరుగుతాయి. ప్రజలకు భూమి, బంగారం సమానంగా లభించే అవకాశం ఉంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థ బలపడి ద్రవ్యోల్బణం తగ్గ ముఖం పట్టి బలమైన ఆర్థిక వ్యవస్థలో భారత దేశం ఉంటుంది. ఎలాంటి రాజకీయ సంఘర్షణలు వామపక్ష, విప్లవ, ఉద్యమాలకు చోటు ఉండదు.

**ప్రజలకు లాభాలు**

భూమి ప్రజలుకు అందరికి అందుబాటులోకి వస్తుంది. వ్యవసాయం వృద్ధి చెంది ప్రజల ఆర్థిక మూలాలు పెరిగిపోతుంది.

మోసపూరిత లావాదేవీలకు అడ్డుకట్ట. ఆర్థిక స్థిరత్వం చక్కబడి సమాన అభివృద్ధి ప్రజలకు ప్రభుత్వం అందించినట్లు అవుతుంది. ఆహార ఉత్పత్తులు అందరికి సమానంగా అందుబాటులోకి వచ్చి సామ్యవాద దేశం అవుతుంది.

**తుది సారాంశం**

కరెన్సీపై వాలిడిటీ సంవత్సరం పెట్టి నియంత్రణ చేయడం, ప్రజలు తమ బంగారం డిక్లరేషన్ ఇవ్వడం, ప్రజలు, సంస్థలా భూమికి సీలింగ్ ఇవ్వడం, వ్యవసాయ భూముల వృధా పెట్టకుండా వ్యవసాయ యోగ్యం చేస్తే ఆహార ఉత్పత్తి పెరుగుతుంది. వృధా భూముల్లో రియల్ ఎస్టేట్, పరిశ్రమల స్థాపన జరిగేతే సేద్యం అయ్యే భూమి మిగులుతుంది. సంపన్నులు ఆదాయ పన్నులు అధికంగా చెల్లించగలరు. ఇటువంటి చర్యలు దేశ ఆర్థిక వ్యవస్థలో పారదర్శకతను పెంచుతాయి. ఈ విధానాలు అమలులోకి వస్తే భారతం బ్లాక్ మనీ రహిత, సమాన వనరుల దేశంగా ప్రపంచంలో అగ్రగామి అవుతుంది.

## అయ్యప్ప స్వామి నూతన ఆలయానికి దాతలు ఆర్థిక వితరణ.
## -కుందుర్పి వాసులు ప్రసాద్ నాగరాజు ఆధ్వర్యంలో అన్న సంతర్పణ.





కుందుర్పి, సెప్టెంబర్ 25 జనసముద్రం న్యూస్:

మండల కేంద్రమైన కుందుర్పిలో నూతన అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం కొరకు ఎనుములదొడ్డి గ్రామ వాసి, కె.ముత్యాలమ్మ,భర్త కె.నాగరాజు దంపతులు రూ,ఒక లక్ష వేయ్యి 116 రూపాయలునుదేవాలయ నిర్మాణం కొరకు వితరణ చేశారు.

ఈ సందర్భంగా సమస్త అయ్యప్ప స్వామి భక్తాదులు వారికి స్వామివారి కృపా కటాక్షాలు కలగాలని ఆకాంక్షించారుఇంతకు మునుపు కూడా చాలామంది దాతలు ఆలయ నిర్మాణానికి తమ వంతు బాధ్యతగా సహాయాన్ని అందించిన వారికి కూడా అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు కలగాలని కోరారు.

అయ్యప్ప స్వామి దేవాలయానికి గుమ్మం గడప ఏర్పాటు మహోత్సవ కార్యక్రమం బ్రహ్మ ముహూర్తంలో ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ప్రముఖ జ్యోతిష్యులు ఆధ్వర్యంలో పూజాకార్యక్రమాలనుఅయ్యప్పస్వామికిఘనంగా చేపట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుందుర్పి మండల కేంద్రానికి చెందిన ప్రసాద్ , నాగరాజు అనే యువకులు అన్న సంతర్పణకు వితరణ చేశారు.

కాగావారికికూడాఆభగవంతుడుఆయురారోగ్యాలు, సకలసిరిసంపదలు,ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, అయ్యప్ప స్వాములు ,గురుస్వాములు భక్తులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుడివాడ పట్టణ పరిధిలోని అంగనవాడి కేంద్రాలలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలలో .





జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి . సెప్టెంబర్.25.

గుడివాడ పట్టణ పరిధిలోని స్థానిక 12వ మరియు 13వ వార్డులలోని అంగనవాడి కేంద్రాలలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ జిల్లా అధికారిని ఎం ఎన్ రాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషక విలువలు కూడిన ఆహారాన్ని మన బిడ్డలకు పెట్టడం వలన ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించవచ్చు ఊబకాయం రాకుండా సమతుల్య ఆహారం తీసుకోవాలని ఫాస్ట్ ఫుడ్ అధిక చక్కెర కొవ్వు పదార్థాలు స్వీట్లు పానీయాలు బయట దొరికే జంక్ ఫుడ్ కి మన పిల్లలను దూరంగా ఉంచాలి . తగినంత నిద్ర మరియు ఆరోగ్యంగా ఉండగలిగే ఉండగలిగే సమగ్ర జీవన విధానం అంటే స్థిరమైన ఆహార వివరాలు అవసరమని పాత కాలంలో జనాలు వారి ఆహార అలవాట్లు జీవనశైలి కారణంగా ఎక్కువ కాలం ఆరోగ్యంగా బతికేవారు తమ జీవితంలో టాబ్లెట్లు వాడకుండానే బతికేసిన వారు మనకు కనిపిస్తారని అయితే నేటి ఆధునిక ప్రపంచంలో అటువంటి జీవన శైలి కొరబడింది అని ఉరుకులు పరుగులు జీవితంలో శారీరక శ్రమ లేని జీవన విధానం పని ఒత్తిళ్లు లోపిస్తున్న పౌష్టిక ఆహారం 30 సంవత్సరాలకి బీపీలు షుగర్లు అటాక్ చేస్తున్నాయి ముఖ్యంగాఆహారంలోధాన్యాలు పండ్లు కూరగాయలు చిక్కుళ్ళు వంటి మొక్కల ఆధారిత ఆహారాలు ఎక్కువ తీసుకోవాలని ఈ విధంగా మన పిల్లల ఆహార నియమాలనుమార్చగలిగితేవారు ఆరోగ్యవంతులుగా తయారవుతారని వారికి మంచి భవిష్యత్తు ఇచ్చిన వారమే అవుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఏ విజయ ఫ్లోరెన్స్ సూపర్వైజర్లు బి కే డి భవాని ఏ జయంతి అంగన్వాడీ కార్యకర్తలు వై గీత ఎం స్వప్న హెల్పర్లు నసీమా ఎం వీరరాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు






## ఏడి త్యాగరాజు తో కలసి మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన చైర్మన్ షఫీ నాయక్





లక్కిరెడ్డిపల్లి జన సముద్రం నుంచి సెప్టెంబర్ 25

లక్కిరెడ్డిపల్లె మండలం లో రైతు బజారు, జీవాల సంత ఏర్పాటు కోసం స్థలం ను ఏడి త్యాగరాజు తో కలిసి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండీ సేపీనాయక్ పరిశీలించారు

గురువారం నాడు లక్కిరెడ్డి మార్కెట్ యార్డ్ లో అక్టోబర్ 7 నుండి పశువుల సంత జరుపుతున్న సందర్భంగా పశువుల కు సంత కు వచ్చే వ్యాపారులకు మౌలిక వసతులు, జీవాలకు స్థలము ఏర్పాటు కోసం మార్కెట్ యార్డ్ ను ఏడి త్యాగరాజు తో కలసి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షఫీ నాయక్ టిడిపి నాయకులతో కలిసి పరిశీలించాడు

ఎప్పుడు లేనీ విధంగా లక్కిరెడ్డి పల్లె టౌన్ నందు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రైతు బజారు ఏర్పాటు, జీవాల సంత కు స్థలం పరిశీలించారు

ఈ కార్యక్రమంలో మల్లి నాయుడు, మహమ్మద్, రిజ్వాన్, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కొప్పుల లక్ష్మయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న లక్కిరెడ్డి పల్లె టీడీపి ఇన్చార్జ్ యనమల మదన్మోహన్





లక్కిరెడ్డిపల్లె జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25

లక్కిరెడ్డిపల్లి మండలం డి రామాపురం గ్రామం నకు చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త కొప్పల లక్ష్మయ్య అంత్యక్రియల్లో పాల్గొన్న లక్కిరెడ్డిపల్లి టిడిపి ఇన్చార్జ్ యనమల మదన్మోహన్ నిన్నటి రోజున గువ్వల చెరువు ఘాట్లో లారీ అదుపుతప్పి ప్రమాదవశాత్తు స్కూటర్ పైనవస్తుండగాలక్ష్మయ్యచనిపోగా ఇంకొకరు గాయాలతో బయటపడ్డారు లక్ష్మయ్య అంత్యక్రియలు స్వగ్రామమైన రామాపురంలో జరుగుతున్న విషయం తెలుసుకొని అంత్యక్రియలఊరేగింపులోపాల్గొనిఆయన మృతదేహానికి పూలమాలవేసి నివాళి అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని వారికీ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశాడు ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య బంధువులు, స్నేహితులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వీర్ల రాజు మృతికి సంతాపం తెలిపిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి..
## మండిపల్లి నాగిరెడ్డి ట్రస్ట్ తరపున రూ.10,000/బి ఆర్థిక సాయం





సంబేపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25

సంబేపల్లి మండలం,నారాయణరెడ్డి గారిపల్లి గ్రామం, ముదినేని వడ్డేపల్లి కు చెందిన టిడిపి కార్యకర్త వీర్ల రాజు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గురువారం మధ్యాహ్నం రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు వీర్ల రాజు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు. అతని ముద్దు పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున అండగా ఉంటామని వారికి భరోసానిచ్చారు.

ఈకార్యక్రమంలోరాజుబంధుమిత్రులు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శంకరయ్య దశ దిన కర్మ కాండలో నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు



లక్కిరెడ్డిపల్లె జనసముద్రంన్యూస్ సెప్టెంబర్ 25

గురువారంరోజురాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లె మండలంకుర్నూతల గ్రామం దేవళంపల్లెలో లక్కిరెడ్డిపల్లె శంకరయ్య దశ దిన కర్మ కాండలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు పాల్గొని నివాళులుఅర్పించివారికుటుంబసభ్యులను పరామర్శించా రు

## డేవిడ్ రెడ్డి భౌతికాయానికి నివాళులు అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25

రాయచోటి పట్టణం బేతల్ కాలని రవిహాల్ ఎదురుగా నివసిస్తున్న డేవిడ్ రెడ్డి మరణించిన విషయం తెలిసి రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసి భౌతికాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## ముద్దినేని వడ్డెపల్లె కు చెందిన వీర్ల రాజుకు మృతదేహానికి శ్రీకాంత్ రెడ్డి నివాళి



సంబేపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25

సంబేపల్లె మండలం నారాయణ రెడ్డిగారిపల్లె గ్రామం ముద్దినేనివడ్డెపల్లె కు చెందిన గ్రామ పంచాయితీ వార్డు సభ్యుడు వీర్ల పెద్ద రమణయ్య కుమారుడు రాజు (28) గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు.స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గురువారం మధ్యాహ్నం ముద్దినేనివడ్డెపల్లెలో వీర్ల రాజు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంభ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.వారి కుటుంభానికి తోడుగా వుంటామన్నారు.డిసిసిబి మాజీ డైరెక్టర్ సేత్ వెంకట్రామి రెడ్డి, నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, బిసి నాయకుడు శివశంకర్ యాదవ్,శ్రీనివాసులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# కోలగుట్ల లో అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారు



**జనసముద్రంన్యూస్, దుర్గి మండలం, సెప్టెంబర్ 25:**
దేవి నవరాత్రులలో భాగంగా పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని కోలగుట్ల గ్రామంలో 3వ రోజు అన్నపూర్ణాదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది.
ఈ సందర్భంగా పూజారి సూర్యనారాయణ శాస్త్రి అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేసి, అమ్మవారి నైవేద్యం భక్తులకు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామస్తుల సహాయ సహకారంతో జరిగింది.

# చలమయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మధుబాబు



**జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్, సెప్టెంబర్ 25:**
పల్నాడు జిల్లా మాచర్ల రూరల్, మండలం లోని బెల్లంకొండవారిపాలెం గ్రామానికి చెందిన తిరుమల తిరుపతి దేవస్థానం జే.ఈ.ఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తండ్రి అయిన చిరుమామిళ్ళ చలమయ్య మరణానికిచింతిస్తూచిరుమామిళ్లమధుబాబుగురువారం పూలమాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది.

# గురజాల సంగం డెయిరీ లో అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గా భవాని అమ్మవారు



**జనసముద్రంన్యూస్, గురజాల, సెప్టెంబర్ 25:**
పల్నాడు జిల్లా గురజాల లోని సంగం డెయిరీ పాల కేంద్రంలో నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గా భవానిఅమ్మవారు3వ రోజు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది.
ఈ సందర్భంగా డెయిరీ నిర్వాకులు అమ్మవారితీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.
అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఎంపీ, ఎమ్మెల్యేలకు పాలాభిషేకం





**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
ఏలూరు జిల్లా.. జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం పంచాయతీలో నిర్మాణం కాబోతున్న నేవీ ఆయుధాల డిపో కు మద్దతుగా నియోజకవర్గ బిజెపి గిరిజన మోర్చా మరియు కమిటీ..ఆయుధాల డిపో ఏర్పాటు కి కృషి చేస్తున్న ఎంపీ పుట్ట మహేష్ కుమార్, ఎమ్మెల్యే చిర్రి బాలరాజులకు పాలాభిషేకం. ఆయుధ డిపో తో గిరిజన అభివృద్ధి తో పాటు మెరుగైన వైద్య సేవలు విద్యా రంగం మరింతఅభివృద్ధి.. స్టేట్ఎగ్జిక్యూటివ్‌బొరగంవెంకటలక్ష్మి,ఎ స్టీజిల్లా ప్రధాన కార్యదర్శి గుజ్జు ప్రసాద్,చాత్రాతి ప్రసాద్, కరి బండి నాగరాజు, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు. పాల్గొన్నారు

# చిరుమామిళ్ళ చలమయ్య మృతికి సంతాపం..! శ్రద్ధాంజలి ఘటించిన టీడీపీ ఎమ్మెల్యేలు





**జనసముద్రంన్యూస్, మాచర్ల మండలం, సెప్టెంబర్ 25**
పల్నాడు జిల్లా మాచర్ల మండలంలోని బెల్లంకొండవారిపాలెం గ్రామంలో టీటీడీ జేఈవో చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి తండ్రి చలమయ్య (85) మృతికి మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం సంతాపం వ్యక్తం చేశారు. చలమయ్య భౌతికాయాన్ని సందర్శించి, పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం వెంకయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తో పాటు సంతాపం తెలిపిన వారిలో శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, చింతమనేని ప్రభాకర్, భాష్యం ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# 28,29 ఇస్తిమా సభలు జయప్రదం చేయండి

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 25:**
ఒంటిమిట్ట చెరువు కట్ట మలకాటపల్లి క్రాస్ వద్ద జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ మదరసా లో ఈనెల 28 29 తేదీలలో ఇస్తిమా సభలు నిర్వహిస్తున్నట్లు ఆ ట్రస్ట్ చైర్మన్ వారి క్వారీఅబ్దుల్ సుభాన్ తెలిపారు ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు ఇస్తిమా సభలు ఉంటాయన్నారు
ఈ సభలకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తమిళనాడు రాష్ట్రాలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా మత పెద్దలు హాజరవుతారన్నారు ఇస్తమా యొక్క ముఖ్య ఉద్దేశం ప్రతి వ్యక్తి 5 సార్లు నమాజ్ చేయడం పేదలను ఆదరించడం అనాథలకు అండగా ఉండడం కులమతాలతో సంబంధం లేకుండా మానవత్వ పరంగా జీవించడం అని తెలిపారు ఇస్తిమా సభలకు ప్రజలు విధిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

# శ్రీ కోదండరామాలయాన్ని దర్శించిన శ్రీశైలం ట్రస్ట్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు



**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25**
ఒంటిమిట్ట మండలంలోని ప్రసిద్ధ క్షేత్రమైన శ్రీ కోదండ రామస్వామి ఆలయాన్ని గురువారం ఉదయం 11 గంటలకు శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు గారు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు ఆలయ అధికారులు చైర్మన్‌ను ఆలయ మర్యాదలతో ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం రమేష్ నాయుడు మాట్లాడుతూ, తనకు ఈ గౌరవాన్నిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ కి, నారా లోకేష్ కి, బీజేపీ జాతీయ నాయకుడు సత్యకుమార్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు అంతేగాక, భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తూ, సాధారణ భక్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ, స్వామివారి సేవలో విశేషంగా తలమునకలవుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట చెరువు ఆయకట్టు సంఘం చైర్మన్ పాటూరు గంగిరెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు భానుప్రకాశ్ రాజు, మాజీ మండల అధ్యక్షులు బాలరాజు, శివరాజు గురూజీ, వర్మ, రామయ్య, జెకె నాగరాజు, పి. పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్పందన లో వికలాంగత్వానికి కారణాలు నివారణోపాయాలు పై అవగాహన సదస్సు






**గన్నవరం నియోజకవర్గం జనసముద్రం న్యూస్**
వికలాంగత్వానికి కారణాలు అనేకమని ముఖ్యంగా మేనరికం,క్రోమో జోముల లోపం, బాల వివాహాలు వంటి కారణాలెన్నో ఉన్నాయని పెద్ద ఆవుటపల్లి పీహెచ్ డాక్టర్ సుజిత అన్నారు.
గన్నవరం మండలం దావాజిగూడెం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం నాడు స్పందనమానసికవికాసకేంద్రంనందువికలాంగత్వాని కి కారణాలు నివారణోపాయాలు అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుజిత మాట్లాడుతూ మేనరికం పెళ్లిళ్లతో పుట్టే పిల్లలకు వైకల్యం రావడానికి వీలుందన్నారు.
జన్యుపరమైన లోపాలు,గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల వికలత్వం సంభవిస్తుందని గర్భిణీలు మంచి ఆహారం తీసుకుంటే సమస్య ఉండదనిముఖ్యంగామేనరికంపెళ్లిళమానుకోవాల న్నారు. పిల్లలు పుట్టిన తర్వాత పల్స్పోలియో చుక్కలు వేయడంవల్ల వికలాంగత్వం రావడానికి వీలుండదని, ప్రజల్లో ఇంకా అవగాహన రావలసిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ వివరించారు.గన్నవరం ప్రాంతంలో దివ్యాంగుల కొరకు స్పందన మానసిక వికాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి దివ్యాంగులను చేరదీసి ఉచితంగా విద్య వైద్య రవాణా భోజన వంటి సౌకర్యాలను అందిస్తున్న సంస్థ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ ను డాక్టర్ సుజిత అభినందించారు.
హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్ మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తూ ఎంతోమంది దివ్యాంగులకు వెలుగులు నింపుతున్నమని ఆమె అన్నారు.
ప్రభుత్వం సహకారం అందించాలని,కార్పొరేట్ సంస్థలు,దాతలు ముందుకు వచ్చి మా సంస్థ లో భాగస్వామ్యం అయినట్లయితే దివ్యాంగులకు మరిన్ని సేవలు విస్తరిస్తామని రజిత వెంకట్ పేర్కొన్నారు.
అనంతరం విజయవాడ యూసానా హెల్త్ సైన్సెస్ వారి సహకారంతో స్పందన బాలలకు,వారి తల్లిదండ్రులకు ప్రజలకు,దివ్యాంగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించబడినవి.
ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్,ఎంఆర్పిఎస్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎలీషా ,సీనియర్ కోచ్ శ్రీమతి మధు మోహన్,తమన్న, రమేష్, మహేందర్,యెహెూవా, స్పందన మానసిక వికాస కేంద్రం తల్లిదండ్రులు సిబ్బందిమరియుతదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు

# ఎస్పి బి.కృష్ణారావు కు అభినందనలు తెలియజేసిన కుక్కమూడి ప్రసాద్, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం నాయకులు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 25**
ఇటీవల పల్నాడు జిల్లా నూతన ఎస్పీ (సూపర్డెంట్ ఆఫ్ పోలీస్) గా బాధ్యతలు చేపట్టిన బి.కృష్ణారావు ను దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలోగురువారంపల్నాడు జిల్లా నరసరావుపేట లోని ఎస్పీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఆయనకు అందజేసి అభినందనలు, శుభాకాంక్షలను దళిత బహుజనసంక్షేమసేవా సంఘం వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ తెలియజేశారు.
ఈ సందర్భంగా కుక్కమూడి ప్రసాద్ ఎస్పీతో మాట్లాడుతూ ప్రధానంగా పల్నాడు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రజలకు, పోలీస్ స్టేషన్ లకు వచ్చే ఫిర్యాదారులకువసతులుకల్పించాలని, ఎస్సీ,ఎస్టీలుపై దాడులు, అత్యాచారాలు జరిగినప్పుడు ఫిర్యాదు ఇవ్వడానికి సంబంధిత పోలీస్ స్టేషన్ లకు వెళ్తే పోలీస్ వారు కాలయాపన చేస్తున్నారని, కేసులనుజాప్యంలేకుండాచూడాలని,స్కూల్స్,కాలేజీలు వద్ద పోలీసువారి నిఘా ఏర్పాటు చేయించాలని, బాధితుడు పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేస్తే కేసు కట్టకుండా రాజీ పడాలని పడకపోతే కౌంటర్ కేసు పెడతామని పోలీసు వారు ఒత్తిడి చేస్తున్నారని అది జరగకుండా చూడాలని ఆయనను కోరారు.
ఈ విషయాలపై ఎస్పీ వెంటనే సానుకూలంగా స్పందించిసమస్యలనుపరిష్కరించేవిధంగా చూస్తానని అన్నారు. ఎస్పీ ని కలిసి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు,





పల్నాడు జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు వట్టపు మరియదాసు తదితరులు ఉన్నారు.

# వృద్ధులకు కొండంత ఆదర్శంగా బీకేఆర్ వృద్ధాశ్రమం



**గన్నవరం, నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25**
కృష్ణా జిల్లా, గన్నవరం మండలం, గన్నవరం పట్టణంలో బస్టాండ్ సమీపంలో రీచ్ ప్రాంగణం నందుబీకేర్‌వృద్ధాశ్రమం3వబ్రాంచ్‌ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమార స్వామి దంపతులు విచ్చేసి వృద్ధాశ్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా కుమార స్వామి మాట్లాడుతూ వృద్ధులే కుటుంబ చారిత్రక ఆనవాళ్లు, వారి సంరక్షణ ఎంతో ముఖ్యం. గత 10 సంవత్సరాల నుండి వృద్ధుల సంరక్షణకు కట్టుబడి, వారికి బాసటగా నిలుస్తూ నేడుసకలహంగులతో, ఆహ్లాదకరమైనవాతావరణంలోబీ కే ఆర్ వృద్ధాశ్రమం 3 వ బ్రాంచ్ ను గన్నవరంలో ప్రారంభించడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. వృద్ధాశ్రమంలో కార్యాలయాన్ని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్టా ప్రసాద్ ప్రారంభించి మాట్లాడుతూ వృద్ధుల సేవే పరమావధిగా అకుంఠిత దీక్షతో ఆశ్రమాన్ని 10 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న కానూరి శేష మాధవి సేవలు ఆదర్శవంతమని అన్నారు.
ఈ సందర్భంగా ఆశ్రమ చైర్మన్ కానూరి శేష మాధవి మాట్లాడుతూ ఆశ్రమంలో వృద్ధులు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉత్సాహంగా గడపడానికి సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఎల్లపుడూ ఆరోగ్య సేవలు అందుబాటు లో ఉంచుతూ పరిశుభ్రమైన ఆహారం, నీరు, శుభ్రమైన వాతావరణంలో ఇతర సేవలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ కే ఆర్ వృద్ధాశ్రమం కార్యదర్శి శ్రీ సత్య వేద కుమార్ (ఖన్నా) ,సమరసత సేవా సంస్థ అధ్యక్షుడు పాకాల త్రినాథ్, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాదిండ్ల మోహన్, నీటి సంఘాల అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి, బీజేపీ గన్నవరం మండల అధ్యక్షుడు నీలం అశోక్, పోలవరపు అనిల్, తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన అతిథులకు ఆహ్వానితులకు ఆశ్రమ వైస్ చైర్మన్ బొకినాల అశోక్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతాం

- జాప్ జిల్లా కార్యదర్శి యం. జోగిరెడ్డి
- సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం.

**కుందుర్పి, సెప్టెంబర్ 25, జనసముద్రం న్యూస్:**
జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని అనంతపురం జిల్లా,జాప్ కార్యదర్శి ,యం. జోగిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలోని రహదారులు మరియు భవనాల అతిధి గృహంలో జర్నలిస్ట్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 25 మంది జర్నలిస్టులతో జిల్లా ప్రధాన కార్యదర్శి, జోగిరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెన్నే రాజన్నలు సభ్యత్వం చేయించారు.
అనంతరం వారు మాట్లాడుతూ జర్నలిస్ట్ ల న్యాయ పరమైన సమస్యలపై జర్నలిస్ట్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు చేసి, డిమాండ్ లను పరిష్కారం చేసుకున్నమన్నారు. ముందు ముందు కూడా అలాగే జర్నలిస్ట్ ల సమస్యల పై పోరాటాలు చేస్తామన్నారు.
అనంతరం స్థానికంగా వున్న సమస్యలపై స్థానిక జర్నలిస్ట్ లను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోని మండలాల్లో జాప్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి ,కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.
ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ జాప్




సభ్యులు, ఎం, సుధా మోహన్ బి. కోదండ రాములు, బి నిరంజన్, పి వేణుగోపాల్, ఏ మారుతి, కే రాజేష్, డి నరేష్, సుధా బండి, బియం దేవకుమార్,జెన్నే దినకర్, తిమ్మప్ప, బి ,రంగస్వామి, హెచ్ మల్లప్ప, హెచ్ జయ రాములు, హయ్యత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# కాకరపాడు-కొయ్యూరు రోడ్డు ప్యాచ్‌వర్క్: జారుడు మట్టి వలన పొంచి ఉన్న పెను ప్రమాదం!



**కొయ్యూరు,జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 25**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కాకరపాడు నుంచి మండల కేంద్రం కొయ్యూరుకు 4 కిలోమీటర్ల దూరంలో గోతుల మయమైన రహదారికి 15 లక్షల రూపాయలతో చేసిన ప్యాచ్‌వర్క్ తర్వాత కూడా పెను ప్రమాదానికి ఆహ్వానం పలుకుతోంది.
ఏజెన్సీ ప్రాంతంలో ప్రతి మండల కేంద్రానికీ డబుల్ లైన్ రోడ్లు అందుబాటులో ఉంటే కొయ్యూరు మండలకేంద్రానికిఆసౌకర్యంలేకపోవడం అధికారుల అలసత్వానికి స్పష్టమైన నిదర్శనంగా మారింది.
ఇటీవల ఈ రోడ్డును 15 లక్షల రూపాయలతో "తూతూ మంత్రం"గా ప్యాచ్‌వర్క్ చేసి చేతులు దులుపుకున్నవైనం అధికారుల పర్యవేక్షణ నిర్లక్ష్యంతో అన్నీ తానై వ్యవహరించిన కాంట్రాక్టర్లు, రోడ్ సైడ్ గ్రావెల్‌కు బదులు జారుడు మట్టిని వాడటం ప్రారంభించారు.కొద్దిపాటి వర్షాలకు ఈ జారుడు మట్టి రోడ్లపైకి రావడంతో వాహనాలు గతి తప్పితే పెను ప్రమాదాలు జరిగే అవకాశం పొంచివుంది.
వాహన చోదకులకు గతి తప్పితే కాళ్లు,చేతులు విరగడమేకాకుండా,జీవితాలుకోల్పోయేపరిస్థితి.వర్షాలుకురిసే ఈ సమయంలో ఈ రోడ్డు ప్రయాణికులకు "శాపంగా" మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.
అధికారుల పర్యవేక్షణ లోపాలతో ఈ పరిస్థితి ఏర్పడిందని,ఆర్ అండ్ బి అధికారులు
ఈ సమస్యలను విస్మరించారని,వాహన చోదకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నవారికి రోడ్డుప్రమాదాలకుస్వాగతంపలుకుతున్నట్లు ఉందని, అలాగే కాకరపాడు వంతెనను బట్టి ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ఈ పిర్యాదుపై అధికారులుతక్షణ మేస్పందించి ఈరోడ్డునుపూర్తిగామంజూరుచేయాలని,గ్రావెల్‌తోసరి చేయాలని,డబుల్‌లైన్‌గాఅభివృద్ధిచేయాలని కోరుతున్నారు.

## గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో .



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.25.**

గుడివాడ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బంటుమిల్లి రోడ్డు లోని శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీ గాయత్రీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఉత్సవాల ఐదో రోజు శుక్రవారం శ్రీ గజలక్ష్మి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని దేవస్థానం ఈఓ కందుల గోపాలరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు పట్టపు చిన్నా తెలియజేశారు.

26వ తేదీ శుక్రవారం దేవస్థాన ప్రాంగణంలో శ్రీ చండీ హోమ పూజలు నిర్వహిస్తున్నట్లు ఈవో గోపాలరావు తెలియచేశారు.

## నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో .



**జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. సెప్టెంబర్.25.**

నీలామహల్ రోడ్డులోని శ్రీ విజయ దుర్గ అమ్మవారి దేవస్థానంలో... శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో శ్రీ గాయత్రీ దేవి దేవి అలంకరణలో దర్శనమీచ్చిన అమ్మవారికి వేద పండితులు పునీత్ శర్మ ప్రత్యేక పూజలు చేశారు... పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఉత్సవాల ఐదో రోజు శుక్రవారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షుడు హరిబాబు, ఈవో గంగు శిరీష తెలియజేశారు. ఉత్సవ వేడుకలను దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు డి మహాలక్ష్మి, కే ప్రభు, ఎం రాముడు, బి శ్రీదేవి, ఏ విజయ కుమారి, బి జయలక్ష్మి పర్యవేక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు




## గజలక్ష్మి అలంకారంలో వాసవి మాత

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 25:**

ఒంటిమిట్ట అమ్మవారి శాలలో వెలిసిన వాసవి మాత గజలక్ష్మి అలంకారంలో గురువారం భక్తులకు దర్శనమిచ్చారు. ఒంటిమిట్ట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మనోహర్ బాబు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి 9 గంటలకు మంత్రపుష్పం దశరథులతో మంగళహారతి తీర్థ ప్రసాదాలు వినియోగం జరిగింది.

## ప్రమాదవశాత్తు మెట్లపై నుంచి కిందపడి వ్యక్తి మృతి

**సత్యసాయి జిల్లా కదిరి తాలూకా తలపుల మండలం (జనసముద్రం న్యూస్ ) సెప్టెంబర్ 25**



తలుపుల మండలం ఓబుళరెడ్డి పల్లి ఎస్సీ కాలనీ చెందిన రవీంద్ర, వయస్సు 34 సంవత్సరాలు 24.05 25 ఉదయం 9.00 గంటలప్పుడు తమ మిద్దె పైకి ఎక్కుతూ మీటుకులు ఎక్కుతూ జారి పడడంతో తలకు తీవ్ర గాయం కావడంతో హుటాహుటిన తిరుపతి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతునికి 16 నెలల బాలుడు భార్య పల్లవి 4 నెలల గర్భవతి బంధువులు గ్రామస్తులు గ్రామంలో కన్నీరు మున్నిరుగా విలపిస్తున్నారు.

## బిక్కవోలులో గ్రామ సచివాలయ సిబ్బందికి P4 మొబైల్ యాప్ శిక్షణ

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు,సెప్టెంబర్:25**



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండల,బిక్కవోలు ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయ సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. బంగారు కుటుంబాల మార్గదర్శకాలను పి4 మొబైల్ యాప్ ద్వారా మ్యాప్ చేయడం, యాప్‌లో ఆప్షన్లలో అప్డేట్ చేయు విధానం గురించి ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణా కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్లుగా ఊలపల్లి గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శి డి. శ్రీనివాస్, కొంకుదురు గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శి కే. సాయి అరవింద్ రెడ్డి, పందులపాక గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శి ఎస్. సురేష్ వ్యవహరించారు.కార్యక్రమాన్ని బిక్కవోలు పరిపాలన అధికారి శ్రీ వి.ఎన్. ప్రసాద్ నిర్వహించారు. ఉదయం 64 మంది, మధ్యాహ్నం 65 మంది ం మొత్తం 129 మంది గ్రామ సచివాలయ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొన్నారు..

## కాపవరం గ్రామంలో 132 మందికి ఆరోగ్య పరీక్షలు

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు సెప్టెంబర్ 25:**




తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం కాపవరం గ్రామంలోహెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ వద్ద కొంకుదురు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ జి. విజయలక్ష్మి పర్యవేక్షణలో ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు,ఆరోగ్యవంతమైన మహిళలు,శక్తివంతమైన కుటుంబం ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ ప్రజలకు సర్వైకల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, చికిత్స మరియువిస్తృత అవగాహన కల్పించారు.ప్రజలకు మధుమేహం,రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు,పీఎంజయ్, మహిళా ఆరోగ్యం, కంటి ఆరోగ్యం, మధుమేహం, రిస్క్ ఫ్యాక్టర్స్ గురించి వివరించారు. అలాగే, రబీస్, బీపీ, హెచ్ బి టెస్టులు నిర్వహించారు.ఈ శిబిరంలో మొత్తం 132 మంది ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా, వారిలో 120 మంది ఆరోగ్యంగా ఉన్నట్లు తేలింది. మిగిలిన వారికి అవసరమైన వైద్య సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి కొట్టు సత్తిబాబు, కొట్టు చక్రారావు, నూతి నాగబాబు, కొండేటి రవి, కర్రి వీరయ్య, సత్యం శెట్టి వెంకటరమణ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్స్ సూపర్వైజర్ నూకరాజు, ఎం ఎల్ హెచ్ పి జి శ్రీవిద్య,ఏం సుశ్మిత,ఏ సరిత,ఏ శ్వేత, నీలి దుర్గ, ఏఎన్ఎం, ఆషాలు మరియు అంగనవానికి వర్కర్స్ పాల్గొన్నారు

## రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**రాయచోటి, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25:**



పట్టణంలో ఉన్న అర్బన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ స్టేషన్‌లోనిఅన్నివిభాగాలనుస్వయంగాపరిశీలించారు. రికార్డులు, కేసు డైరీలు, లాకప్ గది, ఫిర్యాదుల రిజిస్టర్, సిబ్బంది విధి నిర్వహణ అన్నింటినీ శ్రద్ధగా పరిశీలించి పోలీసు సిబ్బందికి తను సూచనలు సలహాలుఇచ్చారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని సూచించారు.

ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, పోలీసు అధికారుల తీరు మర్యాదపూర్వకంగా ఉండాలని ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

"ప్రజల విశ్వాసమే పోలీసులకు అత్యంత పెద్ద బలం" అని ఆయన అన్నారు.

అనంతరం ఎస్పీ గారు పాత పోలీసు క్వార్టర్స్ లోని పోలీసు జాగిలాల కెనల్స్ ను కూడా సందర్శించారు. అక్కడడాగ్స్‌సంరక్షణ,శిక్షణ, ఆహార సదుపాయాలను పరిశీలించిసిబ్బందికిపలు సూచనలు తెలియజేశారు.

"నేరాల నియంత్రణలో పోలీసు జాగిలాల పాత్ర కీలకం.వీటికితగినశ్రద్ధచూపాలి" అని సూచించారు.

ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవడమే పోలీసుల అసలైన విజయమని ఎస్పీ పేర్కొన్నారు.

ప్రతి పోలీసు క్రమశిక్షణతో, అంకితభావంతో సేవ చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

సమాజంలో శాంతి, భద్రతలు కాపాడటం పోలీసుల ప్రథమ కర్తవ్యం అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో, రాయచోటి అర్బన్ సీఐ బీవీ చలపతి, యస్ఐ బాలకృష్ణ, పోలీస్ డాగ్స్ ఇంచార్జి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మణిగండన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు రైతులకు అవగాహన సదస్సు

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 25**





భీమడోలు మండలం ఎం ఎం పురం గ్రామం పూళ్ళ పరిధిలోనీ రైతులకు మరియు గ్రామ ప్రజలకు డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ భీమడోలు బ్రాంచివారిఆధ్వర్యంలో రైతులకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

గురువారం ఉదయం భీమడోలు కోపరేటివ్ బ్యాంక్ మేనేజరు ఓబిలిశెట్టి రమేష్ రైతులు యొక్క లేదా ఎవరిదైనా బ్యాంక్ అకౌంట్ కి ఆధార కార్డు లింక్ అయిన ఎకౌంట్లో మాత్రమే గవర్నమెంట్ నుంచి అన్ని రకాల పథకాల డబ్బులు జమ అవుతాయి అని. ప్రతి ఆరు నెలలకు తప్పనిసరిగా ఎకౌంటు ద్వారా లావాదేవీలు చేస్తే ఆ ఎకౌంటు యాక్టివ్ లో ఉంటుందని చెప్పారు. ఎవరైనా బ్యాంకులో ఎక్కువ నగదు దాచుకోవడం వల్ల బ్యాంకు దివాలా తీస్తే మా పరిస్థితి ఏమిటి అని బాధ పడాల్సిన అవసరం లేదని, రిజర్వ్ బ్యాంకు నష్టపోయిన వారికి 5 లక్షల వరకు డి ఐ సి జి సి ఇన్సూరెన్స్ ద్వారా చెల్లిస్తుంది. గోల్డ్ లోన్స్ పై కేవలం 618 రూపాయలు మాత్రమే ఛార్జ్ చేస్తుందని హౌసింగ్ లోన్స్ మరియు పర్సనల్ లోను మీద కేవలం 70 పైసలు మాత్రమే వడ్డీ పడుతుంది . ఎవరికైనా విద్యార్థులకు ఎడ్యుకేషన్లోను అవసరమైతే 25,00,000 దాకా అమౌంట్ సాంక్షన్ చేయడం జరుగుతుందని. మరియు పి ఎం ఎస్ బి వై, పిఎం జె జె బి వై, వంటి పథకాల ద్వారా రైతులకుఇన్సూరెన్స్ సౌకర్యం సెంట్రల్ గవర్నమెంట్ మరియు స్టేట్ గవర్నమెంట్ ఇస్తున్నారని చెప్పటం. పి ఎం జె జె బి వై లో రైతుకి 420 రూపాయలు చెల్లిస్తే ఏ విధమైన డెత్ కైనా రెండు లక్షల రూపాయల వరకు ఇన్సూరెన్స్ అమౌంట్ ఆ కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుంది.

పి ఎం ఎస్ బి వై లో కేవలం 20 రూపాయలు చెల్లిస్తే ఇన్సూరెన్స్ కింద కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు దారా అందించడం జరుగుతుందని అన్నారు. అన్ని బ్యాంకులకు రిజర్వ్ బ్యాంకు హెడ్ అని చెప్పడం జరిగింది. నగదు లావాదేవీలకు ఫోన్ పేగూగుల్‌పేపేటియంవంటివాటినిఉపయోగించుకో వచ్చు అని ఎం ఎం పురం సచివాలయ గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి పి లక్ష్మీ సుజన గ్రామ రైతులకు మరియు ప్రజలకు సైబర్ ఫ్రాడ్ లోన్స్, సైబర్ ఫ్రాడ్ లోన్ ఆప్స్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్స్ గురించి వివరించి చెప్పడం జరిగింది. ఒకవేళ ఇలాంటి సమస్య ఏదైనా వస్తే ఏ విధంగా చర్య తీసుకోవచ్చు. ఆ సమస్య నుండి ఏ విధంగా బయటపడవచ్చు అనే విషయాల తెలిపారు.

ఏదైనా నగదు అవసరమైనప్పుడు బ్యాంకు ద్వారా ప్రత్యక్షంగా తీసుకోవడం సురక్షితం అంతేకానీ మనం ఫోన్లో యాప్స్ ద్వారా లోన్ తీసుకోవడం అనేది మన గౌరవానికి మన కుటుంబ గౌరవానికి భంగం కలిగించవచ్చు. ఫ్రాడ్ లోన్ యాప్స్ వాళ్ళు అమౌంట్ మొత్తం కట్టేసినా కూడా అదనంగా నగదు చెల్లించమని వారు పెట్టే హింస భయంకర మైనది. ఇలాంటి యాప్స్ అసలు వారు మన దేశం నుండి కాకుండా వేరే వేరే దేశాల నుండి వాటిని ఆపరేట్ చేయడం జరుగుతుంది. రకరకాల ఫోన్ కాల్స్ ద్వారా బెదిరించడం జరుగుతుంది. ఇవి ఇంటర్నెట్ కాల్స్ కనుక వీటిని బ్లాక్ చేయడం కుదరదు. డిజిటల్ అరెస్ట్ అనేది ఒక వీడియో కాల్ లో కోర్టులో జడ్జి కూర్చుని మనల్ని ప్రత్యక్షంగా విచారణ జరుగుతున్నట్టుగా ఉంటుంది. పోలీస్ లు మరియు కోర్టులు వీడియో కాల్స్ ద్వారా లా అండ్ ఆర్డర్ ఇష్యూస్ ఇలా వీడియో కాల్స్ ద్వారా జరపరు అనేది గ్రహించుకోవాలి అని చెప్పాను.కనుక మనకు తెలియని లోన్స్ ని నమ్మి మన వ్యక్తిగత సమాచారం మొత్తం అనగా మన ఆధార్ కార్డు నెంబరు, పాన్ కార్డు నెంబరు, మన శాలరీ సర్టిఫికెట్ ,బ్యాంక్ అకౌంట్ నెంబరు, మన ఫోన్లోని కాంటాక్ట్స్ యాక్సిస్ గ్యాలరీ యాక్సెస్,వంటివి ఎవరికీ ఇవ్వద్దు. అది పూర్తిగా మీ వ్యక్తిగతం ఓటిపి చెప్పద్దు.

అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమడోలు కో-ఆపరేటివ్ బ్యాంకు సూపర్వైజర్ కే రామకృష్ణ, పూల కో-ఆపరేటివ్ బ్యాంకు సొసైటీ క్లర్క్ బుర్ర శ్రీనివాసరావు, ప్రెసిడెంట్ వట్టి.నారయ్య, వడ్డీ సత్యనారాయణ మరియు పలువురు రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోనగాని రాములమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా అన్నదానం




**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25:**

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేలు మండలం సిద్ధారెడ్డిపల్లి వాస్తవ్యులుకీర్తిశేషులు పోనగాని. రాములమ్మ రెండవ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అల్లుళ్ళు,నూకరాజు వీరయ్య, ఈశ్వరమ్మ దంపతులు దిగువపట్ల నాగేశ్వరావు, శంకరమ్మ దంపతులు, బత్తల సుధాకర , సావిత్రి దంపతులు , పిల్లలు, నూకరాజు. సందీప్ యాదవ్,నూకరాజు .నాగార్జున యాదవ్,దిగువపట్ల.శివకుమార్‌యాదవ్, దిగువపట్ల సుశాంత్ యాదవ్, బత్తల నాగేశ్వరి, బత్తల ,శివాకాసి యాదవ్ ,ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం ముక్కావారి పల్లె శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్/సిండికేట్ బ్యాంక్ ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం వారి అనుబంధం పెద్దఓరంపాడు, పాపిరెడ్డి పల్లె అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు అన్నదాన కార్యక్రమం 25.09.2025 జరిపించి మానవత్వం చాటుకున్నారు కీర్తిశేషులు పోనగాని. రాములమ్మ రెండో వర్ధంతి సందర్భంగా అన్నదానం జరిపించారని జాతీయ ప్రధాన ముక్కా వారి పల్లె జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో చైర్మన్ పాణ్యం సుబ్రమణ్యం స్వామి వర్కింగ్ మేనేజర్ దట్టం రఘురామయ్య జీవనజ్యోతి ఆనంద నిలయం ఆరోగ్యవారాంతపుపరిశీలకులు ఆరోగ్య పరిరక్షకులు విశ్రాంత కమ్యూనిటీ మెడికల్ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీకర్ రెడ్డి, ప్రాంగణం పరిశీలకులు శ్రీరాములు వంటఏజెన్సీఆర్గనైజర్‌ముంతాజ్ బీబీ ఖాన్ తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరికి పెళ్లిరోజులకు మరియు పుట్టినరోజులకు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించు గొప్ప అవకాశం జీవనజ్యోతి ఆనంద నిలయం కల్పిస్తుందని అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు

**సంప్రదించవలసిన మొబైల్ నెంబర్**

9030068619,7382868619,9703105755 ,9440883354.

## బీసీ సంక్షేమ సంఘం సంస్థగతంగా బలోపేతం చేస్తాం.

## - బీసీ సంక్షేమ సంఘం నాయకులు.

**చిగురుమామిడి**

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25.సెప్టెంబర్ 25:**



చిగురుమామిడి మండల పరిధిలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘాన్ని పటిష్టం చేసి బీసీల హక్కుల కోసం బీసీల పోరాటాన్ని ఉధృతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు.

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ తీర్మానాన్ని ఆహ్వానిస్తూనే, జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బీసీ హక్కుల కోసం తీవ్రంగా ఉద్యమిస్తామన్నారు. బీసీ సబ్బండ కులాలను సమైక్యపరచుతూ, బీసీ సంక్షేమ సంఘాన్ని మండలం లో అన్ని గ్రామాల్లో సంస్థాగతంగా బలోపేతం చేస్తామన్నారు. నవంబర్ 9న, భువనగిరిలో జరిగే బిసి రాజకీయ యుద్ధభేరి భారీ బహిరంగ సభకు వేలాది మందిని తరలించేందుకు సన్నాహం చేస్తున్నామన్నారు.

ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం మండల కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శులుగా గట్టు ప్రశాంత్, బందారుపల్లి రాజులను, సోషల్ మీడియా ఇన్చార్జిలుగా పచ్చిమట్ల రాజ్ కుమార్, గుజ్జుల రాజులను యువత విభాగం అధ్యక్షునిగా గుడిసె మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శులుగా గంగుల లింగం యాదవ్, నాంపెల్లి సురేష్ లను నియామకం చేస్తున్నట్లు తెలిపారు.

# కట్ట మైసమ్మను దర్శించుకున్న గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు.

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25 బ్యూరో చీఫ్**

దేవి శరన్నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ బేగంపేటలో వేంచేసి ఉన్న కట్ట మైసమ్మ అమ్మవారిని గురువారం గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది ప్రజలు సుఖంగా ఉండాలని కట్టమైసమ్మను ప్రార్థించారు. ఈ సందర్భంగా స్థానిక బ్రాహ్మణ సంఘం వారు రవికుమార్ శర్మను శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో భక్త రామదాసు 9తొమ్మిదవ తరం వారసులు శ్రీ కంచర్ల వెంకటరమణ, శ్రీ



బుక్కపట్నం. రామాచార్యులు శ్రీమతి గంగరాజు.



లత తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్

## 4.29 కోట్లతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి





**జనసముద్రం న్యూస్ 25 సెప్టెంబర్ ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధిని రూ. 4.29 కోట్ల వ్యయంతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దినట్లు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సాయంత్రం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా ) రూ. 4.29 కోట్ల నిధులతో నిర్మించిన ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులను మంత్రి పొన్నం ప్రభాకర్, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, హైమావతి, సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుడా వైస్ ఛైర్మన్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి శిలాఫలకాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ లైటింగ్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కుడా నిధులతో ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రారంభించుకోవడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఎల్కతుర్తి అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు ఆస్పత్రి ఉన్నతీకరణ, విద్యుత్ ఉపకేంద్రం, రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి పనులు మంజూరు అయి ఉన్నాయని అన్నారు. బాసర ఐఐఐటీ క్యాంపస్ ఏర్పాటుకు స్థల సేకరణతో పాటు ఇతరత్రా కారణాలవల్ల ఆలస్యమైందని, కానీ వచ్చే ఏడాది తప్పకుండా తీసుకువస్తామన్నారు.

వంగరలో కూడా నవోదయ విద్యాలయం ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతుందని, వీలైనంత తొందరలో తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలను తీసుకురావడం జరిగిందని, ఐదు కోర్సులతో తరగతులు జరుగుతున్నాయన్నారు.

కోహెడలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ జరుగుతుందని, విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. హుస్నాబాద్ ఆసుపత్రిని 150 నుండి 250 పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ చేసి పీజీ కోర్సులకు అందించే విధంగావైద్యారోగ్యశాఖమంత్రినికోరినట్లు తెలిపారు. త్వరలో వీటిని ప్రారంభించుకోబోతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, కుడా సిపివో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, విద్యుత్ శాఖ అధికారులు, మండల అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

## చింతపల్లి మండలం నసర్లపల్లిలో బీజేపీ ఆధ్వర్యంలో నివాళులు

**చింతపల్లి, సెప్టెంబర్ 25 (జనసముద్రంన్యూస్)**

పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగాచింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సముద్రాల నగేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు నక్క వెంకటేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసంఘ వ్యవస్థాపకులలో ఒకరిగా భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతం అయిన ఏకత్మ మానవతావాదాన్ని ప్రవచించినమహనీయుడుదీన్ దయాల్ ఉపాధ్యాయ అని కొనియాడారు.సమాజంలో అసమానతల నివారణకు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంత్యోదయ భావన అనే ఆయుధాన్ని సమాజానికి



అందించినవ్యక్తిఉపాధ్యాయనేనిఆయనగుర్తుచేశారు. సాధారణ జీవితాన్ని గడుపుతూ గొప్ప ఆలోచనలతోదేశానికిదిశానిర్దేశంచేసినమానవతా మూర్తి అని అభివర్ణించారు.

జయంతి సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమంతో పాటు స్థానిక హనుమాన్ దేవాలయంలో మొక్కలు



నాటే కార్యక్రమం కూడా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుక్కడపు రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వెన్నం శేఖర్, మండల ఉపాధ్యక్షులు కొడదల శ్రీనివాస్, ఎర్ర వెంకటయ్యతో పాటు పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ





**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 25: డిండి :-**

ప్రధానమంత్రి నరేంద్రమోడీ జన్మదినం సందర్భంగా సేవ పక్వాడాలో భాగంగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని గ్రామ పంచాయితీ కార్మికులకు మోదీ కానుకగా నూతన వస్త్రాలను బిజెపి శ్రేణులు గురువారం ఇవ్వడం జరిగింది.అనంతరం పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా డిండి గ్రామంలో చెట్లను నాటారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి,దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఏ.టీ కృష్ణ మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు సేవా పక్వాడ్ పేరుతో నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అందులో భాగంగానే మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. 12 సంవత్సరాల నరేంద్ర మోడీ సుపరిపాలన క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజలకు అందిందని, భవిష్యత్తులో దేశ ప్రజలకు ఎంతో మేలు చేసే విధంగా ఆ భగవంతుడు నరేంద్ర మోడీకి ఆయురారోగ్యాలు ఇవ్వాలని వేడుకున్నారు.

ప్రతి వ్యక్తికి సంక్షేమ ఫలాలు అందిన్నాడే నిజమైన స్వాతంత్రం అని పేర్కొన్న మహనీయుడు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినం సందర్భంగా చెట్లు నాటే కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు సింకారు సైదాజీ,మాజీ ఎంపీటీసీ ఏటి రాధిక,పట్టణ బిజెపి అధ్యక్షులు బాదమూని సాయి గౌడ్,గాయాల రాఘవేందర్,దండేడ్కర్ శీను, అమృత్,కటికర్ల అంజి, వావిళ్ళ శ్రీశైలం,పొలం సాయి, కామోజు అనేష్,బల్మూరి సందీప్,గునమోని వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో జరిగిన "స్వచ్ఛత - ఈ సేవా" కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 25**

మాచర్ల పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో "స్వచ్ఛత – ఈ సేవా" కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రత, మొక్కలు నాటుట లాంటి కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసరాలను శుభ్రం చేయటం జరిగింది. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు, కృష్ణవేణి, ఎస్వీఆర్ విద్యా సంస్థల అధినేత యనమదల వెంకట్రామయ్య , ఆంజినేయులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరియు పలువురు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# స్వచ్ఛత హి సేవా కార్యక్రమము 2025.ను కొనసాగిద్దాం





**- నూతన మండల అభివృద్ధి అధికారి మాధవి .**
**- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏక్ దిన్ ఏక్ గంట, ఎక్ సాత్ కార్యక్రమం.**

**కుందుర్పి, సెప్టెంబర్ 25 జనసముద్రం న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమం 2025 ను కార్యచరణలో అమలు చేసేలా ముందుకు కొనసాగిద్దామని , ఆదిశగా ప్రజలను మనమందరం పయనించాలని నూతన ఎంపీడీవో మాధవి పిలుపునిచ్చారు. గురువారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులచే ఎక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ కార్యక్రమమును చేపట్టారు. కళాశాల ,పాఠశాల, ప్రభుత్వ కార్యాలయం, గ్రామల పరిసర ప్రాంతాలను అపరిశుభ్రత చోటు లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

పరిశుభ్రతతోనేమన ఆరోగ్యం శ్రేయస్కరంగా ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ , మాధవి , డిప్యూటి ఎంపిడిఓ, హరిక్రిష్ణ బాలాజీ ,కార్యాలయ పరిపాలన అధికారి, లక్ష్మి శంకర్ , జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, ఒసికెరప్ప అధ్యాపకులు, మారుతీ, బాదపల్లెప్ప , ఎస్ బి ఎం, ఎం ఆర్ సి,నాగేంద్ర , ఉపాధిహామి ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గన్నారు.

# చింతపండు ఆహార అనుబంధం ఉత్పత్తులుపై





**- లబ్ధిదారులకు అవగాహన శిక్షణ కార్యక్రమం.**
**- ప్రధానమంత్రి మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పై.**

**కుందుర్పి, సెప్టెంబర్ 25 జనసముద్రం న్యూస్ :**

మండల కేంద్రమైన కుందుర్పిలో మండలసమాఖ్య కార్యాలయంలో గురువారం చింతపండు రైతుల లబ్ధిదారులకుశిక్షణ,అవగాహనాకార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఆహార అనుబంధ ఉత్పత్తులపైన , ప్రధానమంత్రి మైగ్రో ఫుడ్ రాసెసింగ్ యూనిట్ల పైన నిశితంగా లబ్ధిదారులకు వివరించి అవగాహన కల్పించి జన జాగృతి చేశారు. ఈ సమావేశనికి రాష్ట్ర ఆహార సంస్థ ,మేనేజర్ ,మారుతి ప్రసాద్ ,జిల్లా జీవనోపాదుల విభాగం,డిపియం, గంగాధర్ జీవనోపాదుల విభాగం ,ఎపియం, శివప్రసాద్ కుందుర్పి మండల, ఎపియం, సర్దానప్ప, మండలసమాఖ్య అధ్యక్షురాలు, రుక్మిణమ్మ, సి,సి,లు శివన్న, షఫీవుల్లా, శ్రీనివాసులు, రైతులు, వివోలు , యోగ గ్రామాల నుంచి రైతుల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షణలో పాల్గొన్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (సెప్టెంబర్.25)జనసముద్రం న్యూస్**

యాదగిరిగుట్ట తెలంగాణ మహా పుణ్యక్షేత్రం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ప్రతి నెల స్వాతి నక్షత్రంలో జరిగే ఆలయ గిరి ప్రదక్షణలో గురువారం రోజున బీబీనగర్ మండల ప్రజలతో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి.ఈ ప్రదక్షణలో మాజీ ఎంపీటీసీ మన్నే బాలరాజు,రామసాని నివాస్ రెడ్డి,కాసుల రఘునందన్ గౌడ్,తుమ్మల నరసింహారెడ్డి,పొట్ట నవీన్ కుమార్,పొట్ట మహేష్,గోసుకొండ మహేష్,కాసుల అజయ్ గౌడ్,పొట్ట శివ తదితరులు పాల్గొన్నారు.



H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

94941 84136
fb/janasamudram
www.janasamudram.com
www.epaper.janasamudram.com
youtube / janasamudram.com

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram